చందా వివరాలు

ఆదివారం వారపత్రిక

సంవత్సరం చందా	రు 6-0-0 —	అర్ధసంవత్సరం చందా	రు 3-8-0
దినపత్రిక, ఆదివారంసంచికతో కలిసి—		ఆదివారం సంచికగాక—	
సంవత్సరానికి	రు 23-0-0	సంవత్సరానికి	రు 20-0-0
అర్ధసంవత్సరం	13-8-0	ఆరుమాసాలకు	10-4-0
3 మాసాలకు	6-12-0	3 మాసాలకు	5-4-0

Reg. No. 1118. విడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, MONDAY, 11-9-1944 No. 131

వ్యాసరచయితలకు

ఇప్పట్లో పెద్ద పెద్దవ్యాసములను ప్రచురించుటకు అవకాశములు బహుతక్కువగా నున్నవి. కావున దయయుంచి మా వ్యాసకర్తలు చిన్న చిన్నవ్యాసములను పంప ప్రార్థితులు.

సంపాదకుడు, వారపత్రిక.

గాంధి-జిన్నాగార్లమధ్య 3 గంటల 'అవ్యాజమైన' సంభాషణలు

'మీరు లొంగిపోతూ వున్నట్లున్నారు'

ముస్లింలీగ్ నాయకునిపై గాంధిమహాత్ముని చలోక్తి

సంప్రతింపులు తిరిగి సోమవారం సాయంత్రం ప్రారంభం

బొంబాయి, సెప్టెంబరు 10 : గాంధి-జిన్నా సమావేశం అనుకున్నట్లుగానే శనివారం సాయంత్రం 4 గంటలకు జిన్నాగారి స్వగృహంలో ప్రారంభమైంది. జిన్నాగారి బంగాళా రెండువర్షాలుగల దావురోడ్డున్న విర్లాభవనం నుంచి గాంధిజీ సరిగ్గా ముహూర్తానికి అయిదునిమిషాలు ఉండగా జిన్నాగారి యింటిముందు ప్యారిలాల్‌తో కారుదిగారు. ప్యారిలాల్ గాంధిజీని వదలి తిరిగి వెళ్లిపోయారు. జిన్నాగారు తన గృహప్రాంగణంలోకివచ్చి గాంధిజీకి స్వాగతమిచ్చి లోనికి తీసుపోయారు.

మహాత్ముని చలోక్తి

తరోగా ఫోటోగ్రాఫర్లు బొమ్మలు తీసుకుంటాం కొంచెం వుంటారా అంటే జిన్నాగారు గాంధీచే నుద్దేశించి "ఈఫోటోగ్రాఫర్లు మన ఫోటోలు తీసుకోవాలని ఆతురపడుచున్నారు" అన్నారు. గాంధిజీ వెంటనే జిన్నాగారి భుజంమీద చెయ్యివేసి దగ్గిరగా నిలబడ్డారు. ఫిలింఫోటోగ్రాఫులు, తదితర కెమెరామెన్‌లు ఫోటోలు తీసుకున్నారు. "మరోనిమిషం మీరిలాగా ఉండాలి" అని ఫోటోగ్రాఫర్లు కోరగా జిన్నాగారు సమ్మతి సూచకంగా తలవూపినారు. "మీరు లొంగిపోతున్నట్లు తన పిస్తుంది." అని గాంధిజీ జిన్నాగారిని చూచి చలోక్తి లాడారు.

ఆప్యాయంగా ఆలింగనం

గాంధి - జిన్నాగార్లిరువురు ఒకరినొకరు అత్యంతాప్యాయంగా గాఢాలింగనం చేసుకున్నారు. శ్రీరచనవారు జిన్నాగారు గాంధీజీని సమావేశ స్థలానికి తీసుకుపోయారు. సంభాషణలు సరిగ్గా 3 గంటలు జరిగాయి.

"మర్యాద లేకుండా మిత్రభావంతో మూడుగంటలసేపు సంప్రదించుకున్నాం. తిరిగి సోమవారం సాయంత్రం 5-30 గంటలకు కలుసుకుంటాం" అని ఇరువురు నాయకులూ చేరి ఒక ప్రకటన చేసినారు.

రిక్త హస్తాలతో రాలేదు!

గాంధిజీ బిర్లా భవనానికి పోగానే "ఏం తీసుకువచ్చారు?" అని భూలాభాయ్ దేశాయ్‌గారు అడిగారు. జిన్నాగారిదోటలో నుంచి కోసి ఇవ్వబడిన రెండు సుగంధపుష్పాలను చూపుతూ ఇవిగో ఈ పుష్పాలను 'మాత్రం' పట్టుకువచ్చాను అని గాంధిజీ అన్నారు.



"మర్యాంలేకుండా మిత్రభావంతో మూడుగంటలసేపు ఉభయులం సంప్రదించుకున్నాము. తిరిగి సోమవారం సాయంత్రం 5-30 గంటలకు కలుసుకుంటాము."

అని మహాత్మగాంధి, మహమ్మదాలీ జిన్నాగార్లుభయులూ చేరి ప్రకటన చేశారు. 4 గంటలు మొదలుకొని 7 గంటల వరకు సంభాషణలు జరిగినవి.

ప్రత్యేకాలంకరణాలు

మంగళవారం కొంతమైన, మౌంట్‌బ్లాంజంట్ రోడ్డులో వున్న జిన్నాగారి బంగళాలో మొదటి అంతస్థులో 18 అడుగుల పొడుగూ, 12 అడుగుల వెడల్పు గలిగిన విశాలమైనగదిలో నాయకులిద్దరూ సమావేశమైనారు. ఈ సమావేశానికి గాను గది ప్రత్యేకంగా, కళాన్వితంగా అలంకరించబడింది. యథోచితమైన ఆసనాలు, బల్లలు, కర్నాటకంబళ్లు వగైరా అమర్చబడినవి. గదిసమీపమున ప్రసిద్ధమైన 'పషాని' కర్నాటకంబళిని పరిచారు. మనోహరమైన ఈకర్నాటకంబళిని చూస్తుంటే వసంతకాల పుష్పసంపదలు నేలపై వెదజల్లినట్టు కనిపిస్తుంది. ఈ 'పషాని'మట్టూ కనూ చిన్నచిన్న కంబళ్లనేకం కన్నులపండువగా, తీర్చినట్టు అమర్చబడినవి. మధ్యభాగంలో పషాని కంబళిమీద, నాలుగుమూలలకూ నాలుగుకుర్చీలు, మధ్య నొక గుండ్రనిటేబిల్ ఆ టేబిల్‌పైన స్వచ్ఛమైన ధవళకాంచల నీసుతుందే పుష్పగుచ్ఛం. ఇవిరెండు ఈగదిలో వున్న ఇతరవస్తువులు ఒకరిన్న అద్దాలమీదవా, అందులో ఒకపాతగదియారం మాత్రమే.

నాజీల అవసానకాలం

ఎక్కడపట్టినా పరిస్థితులు విషమించడమే!

బాల్టిక్, నల్లసముద్రాల్లో జర్మన్ నౌకాదళాల దుస్థితి

మాస్కో, సెప్టెంబరు 10 : బాల్కన్స్‌లో అంతటా హిట్లర్ స్థితి పూర్తిగా ప్రమాదమైంది. ఏమిచేసినా అడిచక్కబడదు. సోవియట్ సేనలు ట్రాన్సిల్‌వేనియా ఆల్ప్సు పర్వతాలనుదాటి ముందుకు నెట్టుపోతున్నాయి. ఈపైనికదళాల లక్ష్యం ఆస్ట్రియా ప్రధానపట్టణం వియన్నాకు వచ్చును. లక్ష్యం దగ్గించేవరకూ ఈదళాలిలాగే పురోగమిస్తూ వుంటాయి.

అయితే రష్యన్లు వారి మిత్రరాజ్యాలపైనికులు తమ ప్రచండదాడిఫలితాలను పూర్తిగా పొందడానికి ఇంకా తీవ్రంగా యుద్ధంచేయవలసి వుంటుంది. అని మాస్కో నుంచి రాయిటర్ ప్రత్యేకలేఖని తెలుపుచున్నాడు.

బాల్కన్స్‌లో కలిగిన ఉపద్రవసంఘటనలతో నానా అవస్థపడుతున్న జర్మన్ సేనలకు, మూలిసేనక్కడ మీద తాటికాయ పడ్డట్టు, రష్యన్ సేనలు తూర్పు ప్రష్యాలో ప్రవేశించాయి. తూర్పున జర్మను రాజ్యభాగంలో దండయాత్రకు సరియైన మొదటిది తూర్పు ప్రష్యా. బాల్కన్స్‌లో మాదిరే తూర్పు ప్రష్యాలో సోవియట్ సేనలప్రవేశమున్నూ పాటిపోయే నాజీలకు ఆదనపు ప్రమాదాలను తెచ్చిపెట్టుతుంది.

ఎటుచూచినా నాజీకు గుక్కతిప్పుకోడానికి వీలుగాకుండా వుంది. మెటెనా సిస్కీ సేనలు ట్రాన్సిల్‌వేనియా ఆల్ప్సు పర్వతాలమ్యాగా పశ్చిమానికి పురోగమిస్తూ వుండగా, యుగోస్లావియా సరిహద్దు పర్వతమార్గాలటిటోసేనలు జర్మనీ సేనల సరఫరా మార్గాలను నిర్మూలనం చేస్తున్నాయి. సోవియట్ సేనలు బ్రహ్మాండంగా బల్గేరియాలో ప్రవేశిస్తున్నాయి.

ఇవి యిలా వుండగా నల్లసముద్రంలోని జర్మన్ నౌకల అంతు కనుక్కుంటున్నాయి రష్యా విమానాలు.

సెర్బులు అంతా జర్మనులపై తిరుగుబడి యుద్ధం చేస్తున్నారని స్వతంత్ర యుగోస్లావియా రేడియో ప్రకటించింది.

కార్పేథియన్స్‌లోని జర్మన్ రక్షణ శ్రేణి అంతా అస్తవ్యస్తంగా వుందని సోవియట్ సైనికవ్యాఖ్యాత కాప్టాల్ అంటున్నాడు. యుగోస్లావియా సరిహద్దుకద్దన ఏతేఖలోవున్నామో సరిగ్గా అదే రేఖలో ఉత్తర కార్పేథియన్స్‌లోని సోవియట్ సైనిక దళాలున్నాయని కూడా ఈయన తెలియజేస్తున్నాడు. ఈరెండు స్థానాలమధ్యవున్న రంగం విపరీతంగా వుందట! అంటే సోవియట్ సేనలు మధ్యప్రాంతంలో చాలా ముందుకు పోయినాడని ప్రస్తుతం ఈరంగం వలయాకారంలో వుందని తెలుస్తున్నది.

2 వ పేజీ చూడుడు

రూజ్‌వెల్ట్ - చర్చిల్

సమావేశానికి క్విబెక్‌లో విపులసన్నాహాలు

జపాన్ యుద్ధమే సంభాషణలలో ప్రాధాన్యం వహిస్తుంది

అటావా, సెప్టెంబరు 10 : పత్రికా విలేఖరులు, ఫోటోగ్రాఫర్లు తండోపతండంగా క్విబెక్‌లో అప్పుడే కూడారు. వీరి బసకు క్విబెక్ పవర్ హౌజ్, ఛాటేఫ్రంట్ లూయిథవనం ప్రత్యేకించబడినాయి. అధికారులబసలకు 800 గదులు గల ఛాటేఫ్రాంటినెస్ భవనం ప్రత్యేకంగా ఏర్పాటుచేయబడింది. ఈ సమావేశం ఖర్చులన్నింటినీ కెనడాప్రభుత్వమే భరిస్తుంది. ప్రముఖరాజ్యాంగ వేత్తలందరూ డొమినియన్ ప్రభుత్వ అతిథులుగా వుంటారు. యునైటెడ్ స్టేట్స్‌నుంచి బసులు చేరడానికి సుమారు రూజ్‌వెల్ట్ చర్చిల్ రాకకు కనిపెట్టుకువుంటాడు బహుశః.

కెనడాలోని బ్రిటిష్ గవర్నర్ జనరల్ కెనడా-అమెరికా సరిహద్దులో చేపల వేట సాగించుచూ వున్నారు. వీరు ఇక్కడ్నుంచి క్విబెక్‌కు వెంటనే చేరుకోవచ్చు.

జపాన్‌పై కలుపైపులనుంచి ప్రచండ యుద్ధాన్ని సాగించడం, జపాన్ పట్టణాలపై విధ్వంసరాయుధాలతో తీవ్ర విమానదాడుల సలపటం రూజ్‌వెల్ట్ చర్చిల్ సమావేశంలో చర్చింపబడే ప్రధాన విషయం అని గత రాత్రి యిక్కడ వాకబు చేయగా తెలిసిందని క్విబెక్‌లోని రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు.

జర్మని లొంగినదను వార్తలు

ప్రచురణ గూర్చి అమెరికాప్రభుత్వం హెచ్చరిక

వాషింగటన్, సెప్టెంబరు 9 : అమెరికా ప్రభుత్వప్ర యుద్ధనాశక ప్రచురణకార్యాధికారులు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:-జర్మని లొంగిపోయినదనియు లొంగిపోవుటకు రాయబారములు పంపినదనియు అత్యంత పదంతులు వ్యాపించుచున్నవి. ఇకమీద ఇట్టివదంతులు ఇంకను తరచుగా వ్యాపించుచుండవలవు. మిత్రరాజ్యాలలో ఒక విధమగు నిర్భయత్వాన్ని కలుగజేసి యుద్ధకార్యములపై విషయమున వారిలో ఆలసత్వమును వ్యాపింపచేయవలయునను ఉద్దేశంతో శత్రువులు యిట్టివదంతులను వ్యాపింపచేయుచుందురు. జర్మనీలొంగిపోవడం దేనివిధంగ జరగనో చెప్పవలసిన పనిలేదు. ఆయాప్రాంతములందలి సేనలు తమంతట తామే లొంగిపోవచ్చును, లేక జర్మని ప్రధానసైనికాధికారులే లొంగిపోవచ్చును. కాని ఇందులో యేది జరిగినను ఆసమయము అందకన్న ముందుగ మిత్రసేనల ప్రధానసేనాని దేశరులు ఈ సంగతి హోదారులకు తెలియుపరచు. కావున యీవిషయములో వీరు గృహపరుపని వదంతులను దయచేయరు విశ్వసింపకూడదు. గృహపరిపని వదంతులను ప్రకటించునప్పుడు జాగ్రత్తగ వాటిని పరిశీలించి, ఈ వార్తలకు ఆధారము నుహూడ తెలుపుట భాధ్యము.

బర్లాలో శత్రువంహారం

టిడ్డింగోట్టున శత్రువుల స్థావరములు

లండన్, సెప్టెంబరు 9 : జర్మనీయ ఇనియా కమాండు ప్రకటన ఈవిధంగావుంది. టిడ్డింగోట్టున శత్రువుల స్థావరములు నవభారతసేన శత్రువుని శ్మశానమునకు పంపుతున్నట్లు కుంగకుపోయిన మీదట శత్రువు తారుమారైనట్లు. వాతావరణము సరిలేకున్నప్పటికీ మిత్రవిమానములు శత్రుస్థావరములపై దాడులు జరిపినవి. కాని రెండు తిరిగివచ్చేయలేదు.

'బల్గేరియా యుద్ధవిరామం

కిమాన్ జార్జీవు నాయకత్వాన క్రొత్త ప్రభుత్వం

లండను, సెప్టెంబరు 9 : యుద్ధవిరామమునకై బల్గేరియా ప్రభుత్వం తెలిపిన కోరికను రష్యా అంగీకరించినదనియు, తదనుగుణ్యం రష్యాసేనలు బల్గేరియా సేనలతో పోరాడుట మానివైచిన పనియు మాస్కో రేడియోలో వేతొక ప్రకటన గావింపబడెను.

ఈ సందర్భంలో మాస్కో ప్రభుత్వం వారీక్రింది ప్రకటన గావించిరి:—

బల్గేరియా ప్రభుత్వం జర్మనీతో అన్ని సంబంధములను త్రెంచుకొని యుద్ధము ప్రకటించి, యుద్ధవిరామపు టాపెంబడిక గావించుకొన సిద్ధముగ నున్నట్లు రష్యా ప్రభుత్వమునకు తెలిసినది. ఈ కారణముల ననుసరించి నేటిదినం ఉదయం 10 గంటల నుండి బల్గేరియాతో యుద్ధకార్యము ను మానవలయునని సోవియటు ప్రభుత్వము వారు తమ సేనల కుత్తర్వు పొసగిరి. బల్గేరియాలో సంధిగావించుగోరిన వలయునను విషయము గూర్చి సోవియటు ప్రభుత్వము వారు బ్రిటను అమెరికాలతో సంప్రదింపులు జరుపుచున్నారు.

ఈ విషయమై స్థాలను ఒక ప్రకటన గావిస్తు కడచిన 80 సంవత్సరములనుండి బల్గేరియా జర్మని పక్షంబడికి లోబడియుండెననియు, నేటిదినం బల్గేరియా జర్మనిపై యుద్ధ ప్రకటించుటతో ఈ పరిస్థితి అంతమొందినదనియు సూచించిరి.

నూతన మంత్రివర్గస్థాపన

బల్గేరియాలో మాజీ ప్రధాని కిమాన్ జార్జీవుగారి నాయకత్వమున నూతన మంత్రివర్గం స్థాపింపబడినట్లు సోఫియా రేడియోలో వేడొక ప్రకటనగావింపబడినది. యుద్ధవిరామమునకు, రష్యాతో రాజకీయ సంబంధముల నేర్పరచుకొనుటకు, బల్గేరియానుండి జర్మనులను తరిమివేయ రష్యాసహాయం పొందుటకు

2 వ పేజీ చూడుడు

భారతనాయకులతో రాయబారములు

బ్రిటిష్ ప్రజల అనుకూల్యం

లండన్, సెప్టెంబరు 9 : "భారతదేశ పరిస్థితుల సందర్భమున, బ్రిటిషు ప్రభుత్వమువారు భారతనాయకులతో మరల రాయబారములు ప్రారంభించుటకు చర్యలుగైకొనవలెనని మీరు తలచుచున్నారా?" అను ప్రశ్నకై బ్రిటిష్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఒపినియను వారు అభిప్రాయము కనుగొనగా బ్రిటిష్ ప్రజలలో నష్టకసంఖ్యాపులు యిట్టి రాయబారములు ప్రారంభించుటకు అనుకూలముగా నున్నట్లు నేడు న్యూస్ క్రానికల్ పత్రికలో ప్రచురింపబడిన ఫలితములవల్ల స్పష్టమైనది.

ప్రశ్నింపబడిన వారిలో 100 కి 52 వంతులు అనుకూలముగాను, 18 వంతులు ప్రతికూలముగాను, 32 వంతులు 'మాకు తెలియదు' అనియు ప్రత్యుత్తరము లొసంగిరి.

జపాను యుద్ధాశయములు

విదేశాంగమంత్రి వివరణ

లండను, సెప్టెంబరు 9 : నేటిదినం జపాను పార్లమెంటుసభలో మాట్లాడుచు జపాను విదేశాంగమంత్రి మొమురు షిగెమిట్సుగారు జపాను యుద్ధాశయములను ఈక్రింది విధంగా వివరించిరి:-

(1) ఆత్మరక్షణ అనగా ప్రపంచంలో జపానుకు తగ్గమను హోదా నిలుపుకొనుటకు తగు కట్టుబట్టములను గావించుకొనుట. (2) బ్రిటను అమెరికాల దౌర్జన్యమును అంతమొందించి అన్నిరాజ్యముల మధ్య శాంతిని స్నేహసంబంధములనుయేర్పరచుట (3) జాత్యభిమానమును వృద్ధిచేయుట, (4) ప్రపంచంలోని ముడిపదార్థములను అన్నిరాజ్యములు స్నేహభావంతో పంచుకొనుటకై తగు ఏర్పాటులు గావించుట (5) అనాదినుండి నాగరికత సాంప్రదాయములు గల రాజ్యముల మధ్యపరస్పర స్నేహసంబంధములను వృద్ధిచేసే విజ్ఞానసంబంధములను అధికము చేయుట.

జిన్నాగారి ముస్తాబు

రోజుకంటే చాలా ముందుగా జిన్నాగారి తన నివాసస్థలిలోచేరారు. ప్రాతఃకాల భోజనం ముగించుకొని, తెల్లనైన సూటు ధరించారు. ఉదయంనించీ ఎంతో ఉత్సాహంతోనూ, హుషారుగానూ కనిపించారు. ఉదయం తన కార్యదర్శుల నిద్దరనూ కలుసుకోటంతోటే వారికి చక్కని చిరునవ్వు ప్రసాదించారు. జిన్నాగారి బంగళా సమయానికి తగినట్టు ఆకర్షణీయంగా కనిపించింది.

సర్దార్ ఏడుంబావుకు గాంధిజిన్నాగార్లిద్దరూ గదినుంచి బయటికి వచ్చారు.

సంప్రదింపులు కడుసరసంగానూ, స్నేహభావంతోనూ నడచిన వన్నందుకు సూచనగా నాయకులు మందస్మిత వదనారవిందాలతో బయటి కరుదెంచారు.

బంగాళా సలుపల 75 మంది పత్రికా ప్రతినిధులు, ఈమూడుగంటలసేపూ తోపలజరుగుతూవుండే సంభాషణలనుగురించి వూహాగానం చేస్తూ కాచుకునేవున్నారు. నాయకులు బైటపడటంతోటే చేతికెమెరాలు 'క్లిక్కు క్లిక్కు' మన సాగినవి. పత్రికాప్రతినిధులు సమక్షంలో జిన్నాగారీక్రింది ప్రకటన చేశారు.

లీగ్‌నాయకుని ప్రకటన

"మూడుగంటలసేపు మర్యాంలేకుండా, సుహృద్భావంతో సంభాషణలు సాగించాము. తిరిగి సోమవారం సాయంత్రం 5-30 గంటలకు సమావేశం కాబోతున్నాము. రేపటిదినం రంజాన్‌పండగ 21-వ రోజు. ముసల్మానులు యావన్మందీ ఈ పండుగను పాటించాలి. అందుచేత, రేపటిదినం సమావేశం లేకుండా నాకు సాయపడవలసిందని గాంధిగారిని ప్రార్థించాను.

జిన్నాగారి మాటలకు గాంధిజీ అడ్డు వచ్చి, 'సాయపడవలసిన ప్రసక్తేలేదు' అని నవ్వుతూ అన్నాడు.

బిర్లా భవనానికి కాలినడక

జిన్నాగారి బంగళానుంచి బిర్లా భవనానికి రెండు ఫర్లాంగులు మాత్రం. గాంధి

2-వ పేజీ చూడుడు

జర్మనీపై త్వరలో పెద్దముట్టడి

మెట్జ్‌వద్ద అపారంగా మిత్రబలకేంద్రీకరణ

లండన్, సెప్టెంబరు 9; ఆల్బర్ట్‌కాల్వ యుద్ధమే జర్మనీయుద్ధంగా పరిణమించవచ్చునని; కాల్వఒడ్డుపై వ్రస్తుతం ఘోరాతిఘోరమైన యుద్ధం జరుగుతున్నదనీ రాయిటర్ ప్రత్యేకవిలేఖని తెలియజేస్తున్నాడు.

ఆల్బర్ట్‌కాల్వవద్దను, మ్యూస్, మోసెల్లీ నదులవద్దనూ మిత్రసేనల విజృంభణను అరికట్టాలని నాజీమిలిటరీ నాయకులు తమ సర్వశక్తిసామర్థ్యాలను ధారపోస్తున్నారు.

ఆల్బర్ట్‌కాల్వరక్షణకై గత కొన్నిరోజులుగా జర్మనులు అదనపుసైనికదళాలను త్వరితగతినితెచ్చి యుద్ధరంగంలో ప్రవేశపెట్టారు.

మోసెల్లీనది ఒడ్డునవున్న రక్షణశ్రేణిని మిత్రసేనలు దాటికాకుండా ప్రతిఘటన సాగించడానికి జర్మనులు తీవ్రంగా సంకల్పించుకున్నట్లు కనిపిస్తున్నదని రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు.

నాన్సీ సమీపంలో అమెరికన్ సేనలు నిన్న పెద్ద విమానాయువు డిపోను పట్టుకున్నారని ఫ్రాన్సునుంచి అమెరికన్ రేడియో ప్రతినిధి ప్రకటించాడు. ఈ డిపోను కేవలం సైనికుల శిక్షణకోసమే జర్మనులు అక్కడ యేర్పాటుచేసినట్లు తెలుస్తున్నది.

మాజినో శ్రేణికి సంబంధించిన కొగితాలు, మ్యూలుపు ఏవైనా ఎవరివద్దనైనా వున్నట్లయితే వాటిని తక్షణమే పారిస్‌లోని మిత్రసేనానికి పంపకలసిందని పారిస్ రేడియో శ్రోతలకు విజ్ఞప్తిచేసింది. ఈ శ్రేణికి సంబంధించిన విశేషాలు మిత్రసేనలకు అవసరంగా కావాట.

నూరెంబర్గ్‌పై మిత్రవిమానాలు తీవ్రమైన దాడిని జరిపినవని అధికారప్రకటన.

తమను దెన్నాడి తరుముకున్న మిత్రసేనలను జర్మనులు ఫ్రాంకర్స్‌వద్ద దెబ్బకాచుకునే ధోరణిలో తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారని జర్మను ప్రకటన.

గఫర్‌ఖాన్ ఆరోగ్యం

పెషావర్, సెప్టెంబరు 9: పరిహార్దుగాంధి ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్‌గారి ఆరోగ్యం పరీక్షించగా ఆయన జులైనుంచి 11 పౌండ్లు హెచ్చాడనీ ఆయనకోర్కెపైనే 'సీ క్లాసు ఖోజనం ఇస్తున్నారనీ జబ్బేమీ లేదని డాక్టర్లు నిర్ధారించారనీ, కాలేయ మందలి మాంద్యమునకు తగు చికిత్స జరుగుతోందనీ పరిహార్దురాష్ట్ర ప్రభుత్వప్రకటన తెలుపుతోంది.

ఆల్బర్ కాల్వవద్ద యుద్ధం

బెల్జియం రంగంలో మిత్ర విజృంభణ

లండన్, సెప్టెంబరు 9 : జర్మనీ సరిహద్దు పట్టణమైన మెట్జ్ ప్రాంతంలో మిత్రరాజ్య అంగబలం, ఆయుధబలం అపారంగా సమాయత్తమై వున్నదనీ, ఏక్షణంలోనైనా అక్కడ పెద్దపెట్టున మిత్రవిజృంభణ ప్రారంభం కావచ్చునని జర్మన్ రేడియో ప్రచురిస్తున్నది.

లారెయిన్ సరిహద్దులో మెట్జ్ – గ్రీమ్‌పట్టణాలమధ్య అమెరికన్ సేనలు నిన్న చొచ్చుకు రాగిలిగినవని జర్మన్ వార్తాసంస్థ ప్రచురణ తెలియజేస్తున్నది. ఛార్లీ విల్లికి వాయవ్యంగా మ్యూస్‌నదిపై ఏర్పాటైన రెండు బ్రిడ్జి హెడ్‌ప్రాంతాలలోని అమెరికన్ సైనికులు ఏకమైనారనిహూడ ఇదే ప్రకటనద్వారా తెలుస్తున్నది.

ఆల్బర్టుకాల్వను, మ్యూస్, మోసెల్లీ నదులను దాటగానే మిత్రసేనలు సీజ్‌ఫ్రీడ్ శ్రేణిని ఎదుర్కొనవలసి వస్తుంది. సీజ్‌ఫ్రీడ్ శ్రేణిలో ఉపయోగంలేక బూజుపట్టిపోయిన ఫిరంగిస్థానాలను, టాట్‌సంస్థను చెందిన జర్మను ఇంజనీర్లు గబగబా శుభ్రపరుస్తున్నారు. రైన్‌నదిని దాటగానే టాంకు విధ్వంసనకై ఏర్పాటు చేసిన పెద్దపెద్ద బోనులు (కాంక్రీటు కట్టడాలు) వున్నవి. సార్ బ్రూకెన్ దక్షిణ సీజ్‌ఫ్రీడ్ శ్రేణిలో అన్ని ఫిరంగిస్థానాలేనని ప్రతీతి. మిత్రపురోగమనాన్ని అరికట్టడానికి నాజీసేనానులు జర్మనీ నుంచి అదనపు సైనికబలాలను యుద్ధరంగానికి లేస్తున్నారు.

ఆల్బర్టుకాల్వ పొడవునా భయంకర యుద్ధం సాగుతున్నప్పటికీ, జర్మనులు 88 మిల్లిమీటర్ల ఫిరంగులతో విజృంభించి కాల్వలు సాగిస్తున్నప్పటికీ వీరిం జెన్ ఘెల్‌వద్ద మిత్రసేనలు బ్రిడ్జిహెడ్ స్థానాలను విస్తరింప జేసుకున్నవి.

ఆర్డెన్ పట్టణాన్ని పట్టుకున్న కెనడియన్ సేనలు ఆర్డెన్ ఘెంట్ లకు మధ్యవున్న కాల్వను సరికివేసి, కాల్వకడిఒడ్డున ఒక బ్రిడ్జిహెడ్‌ను స్థాపించుకున్నవి.

మిత్రసేనల కత్తెరబోనులో చిక్కిన జర్మను సైనికులు కొందరు మిత్రవ్యూహాన్ని ఛేదించాలనీ, ఘెంట్-బిల్లీ మధ్యవున్న రాకపోక సౌకర్యాలను నశింపచేయాలనీ తీవ్రంగా ప్రయత్నించి విఫలులైనారు. ఆల్బర్టుకాల్వపై బోర్గ్-ఎయెపాక్ట్‌వద్ద ఏర్పడిన బ్రిడ్జిహెడ్ వద్ద అతి భీకరమైన యుద్ధం సాగుతున్నది. బోర్గ్ లియోపాల్డ్ పట్టణంలో కొంతిభాగం ఇప్పటికి జర్మనుల అధీనంలోనే వుండి వుండవచ్చు.

అమెరికన్ ప్రథమసైన్య భాగాలు కొన్ని ఆచెన్ పట్టణానికి నైరుతి దిశగా 16 మైళ్లలో వున్న వెర్వీర్స్ పట్టణానికి పశ్చిమంగా చేరినవని జర్మన్ న్యూస్ ఏజెన్సీ ప్రకటన. కెనడియన్ గస్తీదళాలు బ్రూడెన్ అనే ప్రధాన జెర్మనుపట్టణాన్ని (ఘెంట్‌కు ఈశాన్యంగా 15 మైళ్లలో వున్నది) చేరినవని ధృవపడని వార్తలు తెలుపుతున్నవి.

జర్మనీ ఆక్రమణ గురించి ఆలోచనలు

సంధిపరతుల కాఠిన్యం తగ్గింప పోప్ ప్రయత్నం

[ఒక ప్రత్యేకవిలేఖని]

లండన్, సెప్టెంబరు 10 : యుద్ధం ముగింపు దశ దగ్గిరపడుతున్న కొద్దీ పరాజిత జర్మనీని ఏమిచేయడం అనే సమస్య అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. జర్మనీ ఆక్రమణకు ప్లాను ఏమిటి అన్న ప్రశ్నే ప్రతిధ్వనీ ఎదురుకుంటూ వుంది. అంతా ఈవిషయమే చర్చిస్తున్నారు.

జర్మనీ భవిష్యత్తుకు సంబంధించిన ప్రధాన సమస్యగా లీగేతరం, ఇక్కడ జరుగనున్నట్లు తెలుస్తున్నది. ఆసుమ మొదట అనుకున్న ప్రకారం అయితే పశ్చిమ జర్మనీలో రెండు భాగాలు బ్రిటన్, అమెరికా సేనలచే ఆక్రమణ జరగాలి. బ్రిటిషు సేనలు పశ్చిమోత్తర జర్మనీని, అమెరికనులు నైరృతి జర్మనీని, బవేరియాతో సహా ఆక్రమించాలి ఇదే మొదటి ఆక్రమణపద్ధతి.

ఇటీవల యీ ప్రాంతాలను పదిలీయడం నుంచి అమెరికా ఒక సూచన చేసింది. తరువాత మరోసూచన వచ్చింది. జర్మనీ నంతా మిత్రదండయాత్రా సేనలే సంయుక్త ఆక్రమణ గావించాలని. కాని ఈ పద్ధతి వాటా యిబ్బందులతో కూడుకొన్నట్లు కనిపిస్తుంది

బ్రిటిషు కమ్యూనిస్టు పార్టీ పత్రిక 'డెయిలీ వర్కర్' డిప్లొమాటిక్ విలేఖరి కథనంవల్ల మరో పద్ధతి ఆలోచనలో వున్నట్లు స్ఫురిస్తున్నది. ఈ విలేఖరి ఏమంటాడంటే-జర్మనీ ఆక్రమణ సందర్భంలో ముస్కోవియాయుకం కొత్తకలికుల ప్రాపకంవల్ల జరిగింది విషయపట్టాను గల వారిద్వారా తెలుస్తున్నది. గడ్డిలోమెల్లన్నట్లు, యేకో కొంతివరకు కాలవ్యవధిహిత సంధిని జర్మనీకి ప్రసాదించాలని పోప్ అభిప్రాయానికి నియమకం అనుకూలంగా జరిగిందని కూడా తెలుస్తుంది. పైగా ఇక జర్మనీలో ఏర్పడే ప్రభుత్వం కాథలిక్ పక్షం ఆధ్వర్యంక్రింద నడుస్తుందటం కూడా. మార్చి, ఈయనతో బాటు, ప్రతీఘాత ప్రవృత్తిగల సామ్యులర్ లెబర్ ప్రభృతులు విసన్ హోవర్ కార్యాలయంలో రాజకీయోద్యోగులుగా నియామకం కావడం, అదీ విలియం ఫిలిప్స్ రాబర్టు పీల్ మహాశయులు రాజీనామా ఇవ్వడంతోటే ఈ ఉద్యోగ నియామకం జరగటం కొంచెం సంశయాస్పదంగావుంది.

కేవలం వ్యక్తిగత కారణాలవల్లనే వీరు తమ పదవులకు రాజీనామా లిచ్చారని సమాధానం చెప్పబడినా, జర్మనీతో ఇక ముందుండవలసిన సంబంధముల విషయంలో ప్రస్తుతపు ఏర్పాట్లు వీరికి కలిగించిన అసంతృప్తి కూడా రాజీనామాలకు కారణం అని చెప్పవచ్చు.

హోమ్యో పతిక
వేసంగి సంచిక
భారత్ హోమ్యోఫార్మశీ
పోస్టు బాక్సు - 88. లక్నో
ఆంధ్రజిల్లాలకు ఏజెంట్లు:
Dr. E. Ramagopala Rao,
సిటీ హోమియోస్టోర్సు,
గుడివాడ (కృష్ణాజిల్లా)

నోటీసు

హిందూ రిలిజియస్ ఎండోమెంట్సు బోర్డువారి నోటీసు.

కృష్ణాజిల్లా, బెజవాడ తాలూకా, బెజవాడ పట్టణములో వేంచేసియున్న శ్రీ కనకదుర్గ మల్లేశ్వరస్వామివారి దేవాలయముయొక్కయు, స్వామివారి ఆస్తులు యొక్కయు, అన్ని ఎండోమెంట్సు మేనేజిమెంటు చేయుటకు ఆనరరీ ధర్మకర్తలను అపాయింటుమెంటు చేయవలసియున్నందున, ఆస్తిపరులు మర్యాద కుటుంబమునకు చెందిన హిందూ మతస్తులు బెజవాడ మునిసిపాలిటీలో నివసించు పౌరులు 30 సంవత్సరములు వయస్సుకు తక్కువలేనివారు తమ అర్హతలను తెలుపుకొనుచూ ఈ క్రింది విలాసమునకు 16-9-44 తేదీలోగా చేరునట్లు దరఖాస్తులు పంపుకోవలెను.

ఏ. బాలకృష్ణన్,
శెక్రటరి.

విలాసము :—
అసిస్టెంటు కమీషనర్,
హిందూ రెలిజియస్ ఎండోమెంట్సు,
యేలూరు (పశ్చిమగోదావరి జిల్లా)

ఆంధ్ర సి. ఈ. కన్వెన్షన్

1944 అక్టోబర్ 6-8 తేదీలలో

రామాయపట్నం, నెల్లూరుజిల్లా.

క్రైస్తవమత సామాజముల కన్వెన్షన్ యీ సం॥ అక్టోబరు 6-8 లో బాప్టిస్టు వేదాంతపాఠశాల యందు రామాయపట్నం మందు జరుగును.

దీనికి సి. ఈ. జనరల్ సెక్రిటరీ యగు రెవ. గెలండ్ నాక్స్, అసోసియేట్ సెక్రిటరీ యగు జే. డి. మాణిక్యంగార్లును, మరి కొప్ప ఉపన్యాసకులును వత్తురు. కావున ఆంధ్ర దేశములోని సామాజములన్నియు తమ రాయబారులను ఎక్కువ మందిని పంపమనవి. ఎందరువత్తురో ప్రెసిడెంటుగారికి ఈనెల 20 వ తేదిలోపల తెలియపర్చండి.

భోజనపు ఖర్చు దినం 1-కి రూ. 1/4.

రాయబారులు తమ సొసైటీ జరాలు రిపోర్టులను, పడకలను, త్రాగుపాత్రలను, దీపములను, బైబిల్ కీర్తనపుస్తకములను, నోటుబుక్కు పెన్సిళ్లలను తీసికొని అక్టోబరు 5 వ తేది గురువారము సాయంకాలము వచ్చుబండ్లలో లెట్టుస్టేషన్‌కు చేరరండు.

ఇట్లు,
జాన్ ఏ. జక్కియాస్, శెక్రిటరి.
డాక్టర్ ఏ. జాక్సన్, ట్రెజరర్.
ఎం. జె. రామాంజులు, ప్రెసిడెంట్
7-9 44 రామాయపట్నం, నెల్లూరుజిల్లా.

ఇపుడు నీవు యీ పదంలో పున్నావు. సంతోషంగా కాలంగడుపుచున్నావు జీవితం ఆనందమయంగావున్నది.

అయితే 25 సం॥ల రయితర జీవితం యెట్లా వుంటుందో దాని సంగతి గురించి ఆలోచించావా

నిరంతర కార్యవ్యాపృతురో చాలభాగం నీ జీవితం గడిచిన తరువాత ప్రశాంతంగా, జీవిత శేషం గడపాలని నీకు కోరికగా వుండవచ్చు. మారో సంవత్సరమైతే యీ సుఖానుభవము నిజంగా అనుగుణుంది.

ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.
ఆఫీసు ప్రధానము. మద్రాసు.
నేషనల్ ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
7. కాస్టరిబాస్ట్రీట్, కలకత్తా.
మద్రాసు బ్రాంచి:—నేషనల్ ఇన్సూరెన్సు బిల్డింగు, 362, బ్రాడ్‌వే రోడ్ ఎగ్మోరు.
గమనిక:—రెండు జాబు - మద్రాసు.

'పనితీరినతర్వాత దాటవేస్తా'

మనం పడ్డపాట్లన్నీ దండగే

సర్ రాధాకృష్ణన్‌గారి సుభాషితాలు

పాట్నా, సెప్టెంబరు 8: యుద్ధ సంచమ వార్షికోత్సవ సందర్భంలో దర్భంగా యందు సమావేశమైన ఒక సభలో ఉపన్యసిస్తూ కాశీ హిందూ విశ్వవిద్యాలయోపాధ్యాయులైన సర్ యస్. రాధాకృష్ణన్ గారు ఇలా ప్రసంగించారు.

పనిపడ్డప్పటి నాటి మాటలు
పని తీరినతర్వాత నూరిపోతే—

"యుద్ధ సమస్యంగా సాగేరోజుల్లో చేయా మనం గ్రొత్త ప్రపంచ నిర్మాణాన్ని గురించి ఘోషిస్తాము. తీరా ఆ యుద్ధం ముగిసినపిమ్మట చేయా పాత ప్రపంచానికే పోవడానికి పాటుపడతాము. మళ్లీ మళ్లీ ఇదేపద్ధతే గనక అవలంబిస్తే మన ప్రయత్నాలన్నీ దండగే! మనంచేసిన త్యాగాలన్నీ పరిహాస పాత్రాలే అవుతాయి.

నెనుకటి యుద్ధంనాటిమాటలు
ఇప్పు డేమయిపోయినాయి?

"జర్మను మిలిటరీ తత్వాన్ని రూపనాశనం చేయాలి; మళ్లీ యుద్ధాలంటూ తలయెత్తకుండా వాటిని రూపుమాపాలి; ప్రజాస్వామికానికి ప్రపంచాన్ని భద్రపరచాలి-ఇవీ మనం వెనుకటియుద్ధమప్పుడు మీ సాలు మెలివేసి ప్రకటించిన మహదాశయాలు. ఆ యుద్ధం ముగిసింది; మనం జయించాము. కానయితే శాంతిని మాత్రం సంపాదించలేకపోయినాము. మళ్లీ మనకీయుద్ధం తగలబడింది; మళ్లీ జర్మనీ మిలిటరీ తత్వాన్ని డీకోవలసివచ్చినదైనాము. ప్రజాస్వామికం కోసం ప్రపంచాన్ని భద్రపరచలేక పోయినాము కాని నియంతృత్వానికి భద్రపరచిపెట్టినాము. యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన కడుపేదతనాల ప్రజలను మన కింద్రజ్ఞత్వంవల్ల మనమే అన్యాయం పాలు చేశాము. మనంకూడా క్రిందటి యుద్ధ నాటికంటె మరీ అధ్వాన్నస్థితికి పాల్పడ్డాము.

జాతిసమత్వానికి ఒప్పుకోకపోతే
లాభం లేదు

"జాతిసమత్వ సిద్ధాంతాలు వర్ధిల్లు సంధిసభలో చర్చకుపనే వాటిని గడిపోచక్రిద్ద జమగట్టి త్రోసిరాజుచేశారు. ఈ సారి జరగబోయే శాంతి భేరీలనన్నా ఈ జాతిసమత్వ సూత్రానికి మనము ఒప్పుకోకపోతే, జాతి హెచ్చుతగ్గులనూ, ఎక్కువతక్కువ జాతులనూ నమ్మేవిషయంలో మనం హిట్లరు మహాశయునితో అక్షరాలా ఏకీభవిస్తున్నామన్నమాటే. ఎంత ప్రబలమైన పెద్దవర్గమైనా సరే, బంటరిగా ఉండి నెగ్గకు రాకడం దుస్సాధ్యము. ఏజాతిఅయినా, ఏవర్గమయినా ఒంటరిగా ఉండి నెగ్గకు రాలేదు. సామ్రాజ్యతత్వమంటే యేమిటి? కొన్ని జాతులకు బానిసత్వప్రదానమేగా? అటువంటి తత్వం విత్రముండలి ప్రతిష్టకు యోగ్యమయింది కాదు. పైగా, వారు ఘోషించిన ఆశయాలకే అది వ్యతిరేకం.

"ఇప్పటికి ఒక్కటే కర్తవ్యం నాకు కనిపిస్తున్నది. యావత్ప్రపంచానికీ ఒక ఏకైక కామన్వెల్తును స్థాపించాలి అందులో అన్ని రాజ్యాలూ తమ తమ భవిష్యత్తును తమ ఇష్టానుసారంగా నిర్మించుకునే స్వాతంత్ర్యం ఉండాలి జాతిసమితి విఫలమైపోయిందంటే, సరియైన నైతికబలం లేకపోవడంవల్లనే విఫలమైపోయింది. కాబట్టి సరియైన నైతికబలంగల ఒకఅంతర్జాతీయ అధికారసంస్థ ఈయుద్ధానంతరమైనా తప్పక ఏర్పడడం చాలా అవసరం. పరాజయంపాలైన జాతులవారిని నిగ్రహనంగా చూచి, వారు తక్కవనీ, తాము ఎక్కవనీ పెద్దరికంగా మెలగడం మాత్రం ఎన్నటికీ కూడదు."

లార్డు వేవెల్-పత్రికారచయిత!

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9. "వ్యాఘ్రముయొక్క బలము" అనే శీర్షికతో భారతీయ సైన్యముపైన, రాజప్రతినిధి ఒక వ్యాసాన్ని వ్రాసి, భారత సైన్యనిధికి రూ 2,000 సంపాదించారు. లార్డు వేవెల్ యీ వ్యాసాన్ని తన రాజప్రతినిధి పదవి నిర్వహణ కొనికి ముందురచించి, ఒక అమెరికా పత్రికకు పంపెను. అది అమెరికాలోను బ్రిటనులోను ప్రచురింపబడినది.

దానికి ప్రచురణకు రుసుముగా రూ 1300/- లు ఇవ్వబడెను. ఆమొత్తాన్ని భారతసైన్యం తన అధీనంలోనున్నప్పుడు వారియొక్క యుద్ధప్రయత్నాలకు తన కృతజ్ఞతను తెల్పుచున్నాంగా, భారత సైన్యానికి ఏకీభవించగా సర్వమంగా విని యుంచవలెను"దని కోరుచు సర్వసేనాధిపతి అయిన జనరల్ సర్ క్లాడ్ ఆచిన్ లెక్కగారికి వేవెల్ గారు పంపిరి దరిమిలా సయింకో పత్రిక ఈ వ్యాసానికి రూ 515 లు యిచ్చారు. ఒక భారతీయ వార్తా పత్రిక రూ 100/- లు యిచ్చింది. ఈ మొత్తాలనుకూడా అచిన్ లెక్కగారికే పంపేశారు. యీ విధంగా యిప్పటికి మొత్తం రూ 1915/-లు సంపాదించారు.

కాగితం కరువు ఇక వుండదు

పరిస్థితులు చక్కబడినవని అధికారుల నమ్మకం

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: బాధ్యతగల వర్గాలలో గావించిన విచారణల ఫలితంగా పత్రికల కాగితం, మామూలు కాగితంస్థితి బాగా చక్కబడి సంతృప్తికరంగా వున్నట్లు తెలుస్తోంది. పత్రికా కాగితం స్థితి వృద్ధిచెందింది అని అంటానికి ఒక నిదర్శనం కమిటీ అంటే, ఇన్నాళ్లదాకా, ఇతర రకం కాగితం మీద అచ్చవుతు వున్న వార, మాస పత్రికలకు ఇకముందు వార్తా పత్రికా కాగితం (న్యూస్ ప్రింట్) ఇవ్వడానికి ప్రభుత్వం గావించిన నిర్ణయమే. తరువాత మరో కారణం ఏమంటే ఇటీవలనే ప్రభుత్వంవారు వార్తాపత్రికాకాగితం ధరలను తగ్గించారు కాగితం స్థితి క్రమంగా వృద్ధి చెందుతూవుంది. కాగితం మిల్లులకు కావలసిన బొగ్గు కోటాను పూర్తిగా ఇవ్వకలిగింది ప్రభుత్వం. జపాన్ నేవలను వెనక్కు తరిమివేయడంవల్ల ఇకముందు సమృద్ధిగా, కాగితం పరిశ్రమకవసరమైన, వెదురు మొదలైన ముడిపదార్థాలు దొరకుతవి.

కాగితం పంపకం విధానమును గురించి హెస్. యం. పటేల్ తదితర ఉద్యోగులు ఆలోచనలు చేస్తున్నారు. జనాభా, అక్షరాస్యులు, వ్యాపార, పారిశ్రామిక స్థితి వీటన్నింటినీ గమనించి ప్రతి రాష్ట్రానికీ ఒక కోటా ఏర్పాటుచేస్తారు. మిల్లుల నుంచే సరాసరి ఆయాప్రాంతాలకు కాగితం సప్లయి అవుతుంది ఈ సెలాఖరుకి ఈ పంపకంవిధానమును గురించిన సుపాయిదా తయారవుతుందని తెలుస్తోంది.

బడిమూసేస్తామని అధికారుల బెదరింపు

రద్దుచెయ్యవలసిందని ఎల్. బి. ఎం. విద్యార్థుల కోర్కె

చెన్నపురి, సెప్టెంబరు 10: ఇవాళ ఆదివారం సెలవురోజైనందువల్ల క్లాసులు లేవు. నిన్న మటుకు క్లాసులకు ఒక్కటిట్టూడా పోలేదు. అయినా వారంతా హాస్టలు వద్ద ఆస్పత్రి వద్ద టచ్చాడుతూనే వున్నారు. మొన్న సాయంత్రం విద్యార్థులు సమావేశమై తమ కష్టనష్టాలను గూర్చి ప్రిన్సిపాల్‌తో మరల ఒకసారి చర్చించ తీర్మానించుగాని ఆ తీర్మానాన్ని ఆయనకు అందజేశారు. కాని అనాటి సాయంత్రమే ఉస్మానియా అట్టెన్ గారు చూచివచ్చినమీదట నోటీసుబోర్డులో ప్రిన్సిపాల్ ఒక నోటీసు వేశారు సోమవారం బడికి లకపోతే శిక్షణచర్య తీసుకుంటామనీ బడిమూసేస్తామనీ ఆందులో ఒక బెదరింపుపెట్టారు. తాత్కాలికంగా స్టైకు ఏదో సమాధానం పంపించటం మంచిదని అధికారులకు ప్రిన్సిపాల్‌గారు విన్నవించారట. తాము ఈ విషయం ఆలోచిస్తున్నామనీ ముందు పిలలు బడికివచ్చాక తరువాత ఏస్టైకు అని వారన్నారట దానిమీదట నోటీసు బోర్డుపై నోటీసు వేయ్యటం జరిగింది. ఆ నోటీసును చర్చించటానికి విద్యార్థులు నిన్న 11 గంటలకు సమావేశమయ్యారు తాము ఏం చూట్లూ పడలచుకున్నామంగు ఆ బెదరింపు నోటీసు ఉపసంహరించకుండేగాని ప్రతీకారజనంలేదని ప్రిన్సిపాల్ దగ్గరకువెళ్లి విద్యార్థులు చెప్పారు. అధికారులు తాము ప్రిన్సిపాల్‌తో సంప్రదించదలచుకున్నామనీ ఈ నోటీసు ప్రచురణతో ఆశ్చర్యం విరమించుకున్నామనీ చెబుతున్నారు.

'బడికి వెళ్లండి'

ఎల్. బి ఎం. సమితిసభ్యుడు ద్వారకనాథ్‌గారు ఈ విన్నపాన్ని చేస్తున్నారు:-

తూర్పుప్రష్యాలో రష్యను సేనలు

నాయానదిదగ్గరున్నట్రాంబర్గ్ స్వాధీనమైనదనిరోధం

మాస్కో, సెప్టెంబరు 9: తూర్పుప్రష్యాలో రష్యా గస్తీసేనలు అడుగుపెట్టి గుండ్ఖెదీల పెంట సదుకొని వెనక్కు మళ్లినవి. లిథువేనియా, జర్మనీ సరిహద్దులు వున్న జెజ్జుప్పినది వెంట తోసుకు రావటానికి రష్యనుసేనలు భగీరథయత్నం చేస్తున్నవి. నారూనదివెంట జర్మను రక్షణశ్రేణులు భగ్నమైన కొద్దిరష్యనుసేనల ఘీంగిశబ్దములు దిక్కుల పిక్కటిల్లజేయుచున్నవి. శత్రువు త్రూరనిరోధము వెడెప్పి సోవియట్ సేనలు జర్మను సరిహద్దుసమీపమైనన్న ఓస్ట్రోలెకావద్ద విడిసియున్నవి. లోంజా పైభాగాన 'పులిగాలు' టాంకులు శత్రువులు నుప్పిచుచున్నారు. ఇది ఒక్కటే జర్మను సరిహద్దుకావల రక్షణశ్రేణి ఇక్కడే పోరు సాగుచున్నది తమ తిరుగుదాడుల కండగ శత్రువులవిమాన దళములు విరివిగ వుపయోగించుచున్నారు అని రాయిటర్సు విలేఖరి వ్రాస్తున్నాడు.

రుమేనియా ఈశాన్యదిశనున్న మన సేనలు ఇవాళ తీవ్రముగపోరాట్ 100 జనావాసముల పట్టుకొన్నది రుమేనియన్ సేనల సహాయముతో టార్గట్‌లను ముఖ్యప్రదేశముకూడా మన చేజిక్కినది. మధ్య రుమేనియాలో అల్బా-జూలియా మున్నగు ప్రదేశములు మనవశమైన వని నేటి సోవియట్ ప్రకటన.

వార్సాప్రాంతములపోరు

లండను, సెప్టెంబరు 9: వార్సాకు తూర్పువరుసు యుద్ధరంగమందలి ఘోరయుద్ధములు వార్సాప్రజల కర్ణపుటములు భేదించుచున్నది. పట్టణమధ్యలో శత్రువు వత్తిడితగ్గలేదు. పాతపట్టణంనుంచి విస్టులానదివైపులపంచీ ఈపోటుగస్తోంది" అని ఇవాళ పోలిష్ దేశాంగసేనాధ్యక్షుడు బోర్ సేనాని ప్రకటించాడు

జర్మనీ అవసానకాలం

1 వ పేజి తరువాయి

జర్మనీ నౌకాస్థితి

లండన్, సెప్టెంబరు 10: రుమేనియా, బల్గేరియా దేశాలు రెండున్నూ జర్మనీపై యుద్ధం ప్రకటించడంవల్ల నల్లసముద్రంలో వున్న జర్మన్ నౌకలకు స్థావరాలన్నీ పోయాయి. అంచేత, వేరు గత్యంతరంలేక స్వనాశన కార్యక్రమానికి గడంగినవి" అని జర్మనీ ఖండాంతర వార్తాసంస్థ నౌకావ్యాఖ్యాతనిన్ను చెప్పారు. మిత్రదేశంకాకుండా నీవారించుచున్నే జర్మన్ నౌకాదళాలీపని చేసిన వంటూ ఇంకా ఇలాచెప్పాడు.

"ఈ విధంగా జర్మనీనౌకాయుద్ధ మగిరపుపచ్చింది ఫిన్లాండ్‌లో మార్పుచెందిన రాజకీయపరిస్థితులవల్ల బాల్టిక్‌లోని జర్మను నౌకాధికారులను విమర్శసమస్యలు ఏర్పడినాయి. ఇక ఏకీణంలోనైనా తూర్పు బాల్టిక్‌లో సోవియట్ జలాంతర్గాములూ, చిన్ననౌకాదళాలు తలెత్తవచ్చు. ఫిన్నిష్ సేనానులద్వారా ఫిన్లాండ్ సింధుశాఖలో ఎక్కడెక్కడ జర్మనులు గనులు వుంచిందీ తెలుసుకుంటారు, సోవియట్ నౌకాదళాధికారులు. కనుక జర్మన్‌గనుల వల్ల ఎలాంటిప్రమాదములేకనే బాల్టిక్‌లోని సోవియట్ నౌకలు బయటికి రావచ్చును. అయితే జర్మన్‌నౌకలు సోవియట్‌నౌకాదళాలను ప్రతిఘటించి పోరాడవచ్చు."

రాకపోకల నిషేధం

స్వీడన్ ప్రభుత్వచర్య

స్టాక్‌హోమ్, సెప్టెంబరు 10: స్వీడెన్ ద్వారా నార్వేకు జర్మనీ నౌకల రాకపోకలు నిలుపుదల చేయబడినట్లు నిన్న స్వీడను అధికార ప్రకటన వెలువడింది నార్వేలోనే ఒకభాగంనుంచి మరో భాగానికి, స్వీడను ద్వారా రాకపోకలను కూడా నిలుపుదలచేసిన ట్లే అధికార ప్రకటనవల్ల తెలుస్తోంది.

ఇదివరలో సెలవుమీద వున్న జర్మను సైనికులు, యుద్ధపరికరములు, నార్వేకు గాని, నార్వేనుంచిగాని, స్వీడనుద్వారా, తీసుకుపోకూడదని స్వీడను ఒప్పుకున్నది. అంచేత మిత్రదేశములకీ, నార్వేకు స్వీడను చర్య కొంత అసంతృప్తిని కలిగించింది. ఈ రాకపోకల నిషేధంలో అకస్మాత్తుగా అంకుశ్ పిక్రోలిగిపోయింది

1943 ఆగస్టులో యుద్ధసామగ్రి రవాణా, సైనికుల రాకపోకలు, స్వీడను ద్వారా జరగ వీలుగాదని స్వీడను ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. కాని అప్పట్నించీ నేటివరకూ, యుద్ధపరికరాల క్రింద పరిగణింపబడని, జర్మను సైనికులకు రుక్తులూ, ఆహారసామగ్రి రవాణా అవుతూనే వచ్చాయి. నేటినుంచీ ఏర్పడిన రవాణా జరగ వీలుండదు. (రాయిటర్)

విద్యార్థులు బడికిపోవాలి. విద్యార్థుల కష్టనష్టాల విచారించటానికి ప్రభుత్వం ఒక విచారణ సంఘాన్ని నియమించాలి. వారి కష్టాలు నివారించదగినవి. ప్రభుత్వంవారు వారి సమయమై ఆలోచిస్తున్నారనటం సంతోషించదగినది. రేపు మా సమితి కార్యవర్గంలో ఈ సమస్యను చర్చించదలచాము.

బొంబయి సమావేశ వివరం

(1-వ పేజి తరువాయి)

జిన్నా బిర్లాభవనానికి కొనిపోయేందుకై కారు కట్టి బయట్లు కాచుకున్నా వుండెను. కాని, గాంధీజీ కారు ఎక్కకుండా ఈ రెండు భిన్నాంశములూ కాలిపోకనే బయలు దేరాడు ప్రతికాప్రతినిధులూ, కెమెరాల వారూ వారివెంట నడిచారు. 7-30 కు సాయంకాలపు ప్రార్థనలు ప్రారంభమైనవి. పదినిముషాల్లో ప్రార్థనలు ముగిసినవి.

సి. ఆర్. కాంచిన కలలు

బిర్లాభవనంవద్ద తక్కిన నాయకులు మహాత్ముని రాకకై ఆతురతలో కనిపెట్టుకుచున్నారు. వారందరిలోకి శ్రీ రాజగోపాలాచారిగారి ఆనందం చెప్పశక్యంకాదు. అతడే గదా ఈ రాయబారప్రయత్నాలకంతటికీ మూలపురుషుడు! రెండేళ్లుగా తానొక కలకన్నాడు అందుకైతన కాంగ్రెసు సభ్యత్వాన్ని త్యాగంచేశాడు అహోరాత్రాలు దేశంఅంతటా ప్రచారం సాగించాడు. అట్టి కల నేడు ప్రత్యక్షంగా తన కండ్లయెదుట కొనసాగటం కాంచి ఆనందపరవశుడు కాకుండా ఎలా వుండగలడు?

నిరాశకు ఎడంలేదు

గాంధి-జిన్నా సంప్రదింపుల విషయమై కాంగ్రెసు, లీగు వర్గాలలో నిరాశను ప్రకటించేవారు లేరు. "భగవంతుడు వీరి ప్రయత్నాలకు విజయం చేకూర్చుగాక!" అన్న భావం ఉభయవర్గాలయొక్క హృదయాంతరాళంనుంచి వెలువడుతూవుంది. అయినా, మౌంట్ ప్లజంట్ రోడ్డు బంగళా మొదటి అంతస్థుగదిలో మూడుగంటలనేపు ఏమినడిచిందో, ఆ రహస్యం మాత్రం నాయకులిద్దరి గుండెల్లోనే దాగివున్నది గాని మూడోప్రాణికి తెలియదు. నేటి సంభాషణలు మూడుగంటలనేపు దీర్ఘంగా జరగటంబట్టిన్నీ, సోమవారం తిరిగి సమావేశం జరుగుతుందని ప్రకటించడం బట్టిన్నీ మొత్తంమీద ఒడుదుడుకులేమీ లేకుండా తృప్తికరంగా సంభాషణలు నడిచాయని వూహించటానికి అవకాశం కలుగుతున్నది.

పాకిస్థాన్ వ్యతిరేకుల అరెస్టు

మలబారు కొండప్రదేశం యావత్తూ చుట్టూతా పోలీసుదళం కాపలాకాచారు. యావత్ప్రదేశం ప్రశాంతంగానే వుండెను ఒక్క చిన్న సంఘటన మాత్రం జరిగింది. ఏమంటే పాకిస్థాన్ ప్రతికూలవాదులు ఏనుముండురు సిక్కులు పోలీసుకాపలాను నెట్టుకొని రావటానికి ప్రయత్నించారు. పోలీసువారు వారిని అరెస్టుచేశారు. ఇదీ తప్ప మరే విశేషమూలేదు. జిన్నాగారి బంగళా ఆవరణంలో వున్న వారల్లా 75 మంది పత్రికా ప్రతినిధులూ, ఫోటోగ్రాఫరులు మాత్రమే. ఈ 75 మంది పత్రికా ప్రతినిధులలో ఐదుగురు విదేశీ పత్రికల యుద్ధ విలేఖరులు.

బిర్లా భవనం ఎదుట నిరశనవ్రతం చేస్తామని వచ్చిన ఇద్దరు హిందువులు కూడా అరెస్టు చేయబడినారు.

మాట్లాడిందంతా గాంధిగారే

గాంధి జిన్నాగార్లు ఉభయులూ ముఖ్యంగా రాజగోపాలాచారిగారి సూచనలను గురించే నేడు మాట్లాడినట్లు తెలుస్తున్నది. గాంధి మహాత్ముడు రాజాజీ సూచనలను పద్మగంగా అభివ్యక్తం చేశాడనీ, జిన్నాగారు విపులంగా నోట్సు తీసుకున్నారని కూడా తెలుస్తున్నది.

తిరిగి ఉభయులూ సమావేశమయ్యేలోపల జిన్నాగారు తాము నోటుచేసుకున్న అంశాలను జాగ్రత్తగా పరిశీలిస్తారు. సోమవారం జరగే సమావేశంలో జిన్నాగారు వాటిపైన తమ అభిప్రాయాలను వెలిబుచ్చుతారు.

ఈలోపల గాంధిమహాత్ముడు బిర్లాభవనంలో శ్రీమాన్ రాజగోపాలాచారిగారితో సంప్రదిస్తారు.

అశారేఖలు

లేకపోలేదని ఒక విషయజ్ఞుని అభిప్రాయం

గాంధిజీకి జిన్నాగారు ఏమి చెప్పారు?

బొంబాయి, సెప్టెంబరు 10: "కోరికల తరబడి చర్చించవలసిన సమస్యపై మూడు గంటలు మాత్రం చర్చించిన తరువాత, పరిస్థితి ఎలావుందీ చెప్పడం కష్టం కాని ఆశారేఖలు పొడగట్టక పోలేదు" అంటూ బిర్లా భవనంలో వున్న ఒకరు యునైటెడ్ ప్రెస్ విలేఖరితో చెప్పారు నిన్న. ఈ సమాధానం గాంధి-జిన్నా సంప్రతింపుల తొలిరోజు కార్యక్రమం, సంభాషణలు అన్నింటినీ సూచ్యంగా, తెలియజేస్తోంది.

బొంబాయి సంభాషణల పరిణతి పర్యవసానం గురించి అటు గాంధిజీ కాంపులోనూ, ఇటు జిన్నాగారి బసకాంపులోనూ ఆశాజనిత వాతావరణం స్ఫురిస్తూ వున్నది.

గాంధి-జిన్నా సంప్రదింపులు జరుగుతూ వుండగా పలుప్రాంతముల నుండి సమావేశం ఫలప్రదమవు గాక యని కోరుచూ కొన్ని గాంధిజీ సూచనల విమర్శిస్తూ మరికొన్ని తంతీలు వచ్చాయి.

'ఏమితెచ్చారు?'

మహాత్మునికి భూలాభాయ్‌గారి ప్రశ్న

నాయకుల చిరునవ్వు అంతరార్థం

(స్వకీయ విలేఖరి)

బొంబాయి, సెప్టెంబరు 9: మూడుగంటలసేపు దీర్ఘ సంభాషణలు జరిపి, మహాత్మా గాంధి, మహమ్మదాలి జిన్నాగార్లు ఉభయులూ ముందరగా రుమలతో గదినుంచి బయటికి వచ్చేశారు. ఉభయులూ ప్రసిద్ధ రాజ్యాంగవేత్తలు; నిపుణ రాజకీయనాయకులు. ఒకరితో ఒకరెంత తీవ్రంగా భేదించుకున్నప్పటికీ కొత్తవారికి వచ్చినప్పుడు ఉభయులూ ముందరగా చేయుచు పెద్దపెద్ద రాజ్యాంగవేత్తలకు పరిపాటి కాబట్టి కేవలం ఈ మంచిహాసాలనుబట్టే నేటి సంభాషణల జయాపజయాలను నిర్ణయించటానికి వీలుండదు. నేటి సంభాషణల ఫలిత మెలావున్నా, సోమవారం నాడు తిరిగి ఉభయులూ కలుసుకొన్నప్పుడు ఒకరికొకరు కొంత సమాధానానికి రావటానికి అవకాశం పూర్తిగా లేకుండా పోలేదు.

జిన్నాగారిటినుంచి గాంధిజీ బిర్లాభవనానికి చేరుకోగానే 'ఏమితీసుకొచ్చారు?' అని భూలాభాయి దేశాయి ప్రభృతులు గాంధిజీని అడిగారు జిన్నాగారితోటలో నుంచి కోసియివ్వబడిన రెండు సుగంధ పుష్పాలను చూపిస్తూ 'ఇవిగో, ఈ పుష్పాలను మాత్రం పట్టుకొచ్చాను' అని గాంధిజీ అన్నాడు.

సోమవారం పగలు 11 గంటలకే గాంధిగారి మౌనవ్రతం ముగుస్తుంది. ఆ రోజు సాయంత్రం 7-30 గంటలకు గాంధిజీ! ప్రార్థన సమయం. సాయంత్రం 5-30 గంటలకు జిన్నాగారిని కలుసుకునేట్టయితే రెండుగంటలు మాత్రమే సంభాషిస్తారు. దీనిని బట్టికూడా నేటి సంభాషణ లంత సరసంగా నడిచినట్టు తోచదు. మాట్లాడిన మూడు గంటల్లోనూ మొదటి గంటా, గంటన్నరసేపూ చక్కగానే జరిగినవి. అటు తర్వాత జిన్నాగారే యెక్కువగా మాట్లాడాలనీ, గాంధీగారు అక్కడక్కడ అడుగుకున్నారనీ తెలుస్తుంది. మొదటి అంతస్థుమేడమెట్టు దిగువచ్చేటప్పుడు ఇరువురి ముఖాలు గంభీరముద్రను తాల్చివున్నవి. దగ్గవచ్చి కిటికీనిపెట్టుకొనివున్న పత్రికా విలేఖరులను చూడవచ్చేసరికి మాత్రం వుభయుల ముఖాలూ కాంతివంతమై వాటిమీద చిరునవ్వులు తాండవింపజొచ్చినవి. బిర్లాభవనంలో మకాం జేస్తున్న రాజగోపాలాచారిగారు మాత్రం అత్యంత ఆనందభరితగా కనిపిస్తున్నారు.

జిన్నాగారేంచెప్పారు?

నిన్నటి సమావేశంలో జిన్నాగారే ఎక్కువగా మాట్లాడినట్లు తెలుస్తుంది ప్రస్తుతం దేశంలోని రాజకీయ పరిస్థితులను గురించి తన అభిప్రాయాలను జిన్నాగారు సవివరంగా, సాదృశ్యకంగా నివేదించారు. వీరు భయులూ వెనుక కలుసుకొన్న తరువాత ఒకరిని సంఘటన లన్నింటినీకూడా జిన్నాగారు నివేదించారు.

చర్చల సందర్భంలో కాంగ్రెసువారు మంత్రులుగా వుండి రాష్ట్రాలలో పరిపాలనను నిర్వహించినప్పుడు ఉండిన పరిస్థితులను గురించి కూడా జిన్నాగారు గాంధిజీకి చెప్పారు.

ప్రార్థనలు

బిర్లాభవనానికి తిరిగివచ్చిన తరువాత కొంచెం సేపటికి, గాంధిజీ సాయంత్రప్రార్థనలు జరిపి, తరువాత కస్తూరిబా జాతీయ స్మారకనిధి కమిటీసభ్యులతో వివిధ రాష్ట్రాలనుంచి వసూలుకుచేరి వచ్చిన నివేదికలను, ముందు ఎక్కువ తీవ్రంగా వసూళ్లు జరపుటను చర్చించి మరికొన్ని ఇతరవిషయాల మీదకూడా చర్చజరిగింది.

ఖాన్సరు నాయకుని అభినందనలు

బొంబాయిలో వున్న ఖాన్సర్ల నాయకులు అబ్దుల్ రషీద్ కురేషీగారు అల్లామామ్రీకీగారంపిన అభినందన సందేశమును నిన్న గాంధిజీ కందజేసిరి. గాంధిజీ కురేషీగారికి కృతజ్ఞతలు తెల్పి అల్లామామ్రీకీగార్కి తమ అభినందనల సందేశము వలసినదని కోరి, కాంగ్రెస్ నాయకుని "గాంధి జిన్నా సమావేశం" ఫలప్రదమగుటకు, ప్రతిష్ఠాభినాప ప్రార్థనలు జరపవలసిందని.

బొంబాయిలోని ప్రముఖ పౌరిక మిత్రులు గోవిందరావు నాయుడుగారు నేడు గాంధీజీని చూచిరి.

బొంబాయి నేషనల్ వార్ ఫ్రంట్ నాయకులు సర్ ఆర్. ముసానీగారు రాజాజీతో సంప్రతించిరి.

మైసూరు దివాను

మదరాసు, సెప్టెంబరు 9: ఎస్. మాధవరావుగారు, మైసూరు దివాను నిన్న ఉదయం యీవూరు వచ్చిరి. నేడు రాత్రి తిరిగి బెంగుళూరు పోయెదరు.

పిలిప్పు నివేదిక

బ్రిటిష్ పార్లమెంటులో ప్రస్తావన

లండన్, సెప్టెంబరు 9: పిలిప్సుగారు ప్రెసిడెంటు రూజ్‌వెల్టుకు పంపెనని చెప్పబడుచున్న నివేదికనుగూర్చియు, భారతసేనను అయన తృణీకరించెనను విషయమునుగూర్చియు కామన్సుసభనాటికి సంగతులు తెలపవలసినదని వార్తమెంటు తిరిగి సమావేశమగునప్పుడు కన్సర్వేటివ్ పార్టీ ప్రముఖ సభ్యుడును, భారతదేశ విషయములలో ప్రమాణముగా వెంచబడుచున్న ట్రిక్కు సర్ జాన్ వార్డ్లా లామిలన్ గారు ఇండియామంత్రిని ప్రశ్నింపనున్నారు.

ఈవిషయము నిష్పక్షపాతముచేయబడవలెను భావము పార్లమెంటరీ వర్గములలో ప్రబలియున్నదనిని ప్రకటించును అయన నేడిట్లు చెప్పెను: ఈవిషయము బయటబడెనని చెప్పుచున్న మాటలనుగూర్చియు, అసలు యిట్టిరి వేదిక పంపబడెనా లేదా అను విషయమునుగూర్చియు యెవ్వరు వ్యాఖ్యానము చేయజాలరు. ఐనను భారతసైనికుడు కేవలము పొట్టకూటికిగాను సేవలో చేరెనను సూచన, ఎవరచే జేయబడినప్పటికిని భారతసేన చరిత్రకును, ఈ యుద్ధములోను, పూర్వ యుద్ధములలోను భారతసైనికులు చూపిన నిరుపమాన ధైర్య సాహసములకును కేవలము విరుద్ధముగా నున్నది. ఇట్టి అగౌరవమునకు భారతసేన యెంతమాత్రము తగదు. భారతసైనికులు ప్రాచ్యఖండమున మాత్రమేగాక, ఇటలీ, ఉత్త

ధర్మచక్రము

[నవల]

కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు

ప్రయోదశాధ్యాయము

స్త్రీపురుష దస్తునకు ప్రసన్నతా ప్రసన్నతలు, కోప శాంతులు, నుండియుండి ఘట్టములు ఘట్టములుగా బయలుదేరును. పదిరోజులవరకుగా కాళిందీసౌధమునకుపోయి వచ్చినవారో నితమునుచాల శాంతించును. ఆయన కొకయీయూహ తోచెను. భట్టిదేవి కాళిందీ దర్శనము చేసినచో భట్టిదేవికూడ తనకు వలె సుఖుకలుగునని. తాను భట్టిదేవికి కబురంపెను. ఆమె సమాధాన మిచ్చింపలేదు. తా నామెతో మాట్లాడియే పదునేను పదునారేండ్లకు తక్కువకాలేదు. కొడబలి పెరిగి పెద్దవై నవయౌవనవతియయ్యెను. ఆమె మాతృమూర్తుల తల్లిని పోలియుండును. కొడబలిగాని బాహుబలుడుగాని తల్లి యంతఃపురమునకుపోరు. వారికి తండ్రి సద్దనే చనవు. అప్పటివరకు చక్రవర్తి కొడబలికి వివాహ ప్రయత్నములు చేయలేదు. భట్టిదేవి తనకు ప్రతిసమాధానము పంపించని యంటనే చక్రవర్తికి మరల కోపమువచ్చెను. ఆసమయమున కొడబలి తండ్రితో మాట్లాడుటకు వచ్చెను. ఆసమాధానము రాకపోవుట, కొడబలివచ్చుట, చక్రవర్తి హృదయములో పరస్పర సంబంధకములుగా కన్పించెను. చక్రవర్తి బయలుదేరెను. కొడబలి 'ఎక్కడికి నాన్నగారూ' అని యడుగగా చక్రవర్తి 'మీయమ్మగారిదగ్గరకు'. ఈమాటలు పరిచారికలు, పరిచారకులు ముప్పురు నలుగురు వినిరి. రాజసౌధమంతయు నాశ్చర్యపోయెను. చక్రవర్తి పాదచారియై పట్టమహిషీ సౌధమునకు పోవుచుండెను. అంతఃపురజనము తొలగి తొలగి తొంగి తొంగి వెనుకనుండి ఎదుటనుండి చూచుచుండెను. చక్రవర్తి వచ్చునని పట్టమహిషి కేమి తెలియును. ఆమె యీ పదునాలుగేండ్లకుండి ఎట్లుండెనో అట్లేయుండెను. ఒక తెల్లని సామాన్యపు చీరదాల్చి నిరాభరణ సుందరయై నెలకొకసారి సంక్రమించుకొనుచున్న శిరోజభారముతో కృశించి, తిలకమాత్ర పరిపోషిత సుఖార వింద సౌందర్యయై ఏవో గ్రంథములు చదువుకొనుచుండెను. భర్త వచ్చినంతనే ఆమె లేచి నిలుచుండి యొక యాస్తరణము చూపించెను. తాను వచ్చెనని యామె పొందిన యాశ్చర్యము లేదు, సంతోషములేదు. తొందరపాటులేదు ఆమె సౌధమున పరిచారికలు లేరు. చక్రవర్తి వచ్చుచుండెనని యాకెకు ముందుగా తెలియుటకు కూడ వీలులేదు. చక్రవర్తి రెండు విఘడియలు మౌనియై కూర్చుండిన తరువాత భట్టిదేవి ఇట్లనెను. "మహారాజుగారికి నేనేమి చేయుదును? తెలుసియాజ్ఞ ఏదియో తెలిసినచో నాచరించుటకు సిద్ధముగా నున్నాను" చక్ర: ఉన్నారు. ఉన్నారు. అయ్యో చాల సిద్ధముగ నున్నారు. భట్టి: మహారాజులకు కోపమేలవచ్చెనో నాకు తెలియదు. తమరి యాజ్ఞ నేను చేయనిదెప్పుడు పదునారేండ్లనుండి తమరు గీసినగీత దాటుటలేదు కడుపున పుట్టిన బిడ్డలను కూడ, తమ యాజ్ఞోల్లంఘనము చేసి చూచుటలేదు చక్ర: అది అట్లుంచుడు. రెండు విషయములలో ప్రధానముగ నా యాజ్ఞోల్లంఘనము చేసితివి. భట్టి: నాకు జ్ఞాపకము లేదు. నాకు తెలియదు. చక్ర: ఏమి తెలియదు? మహావైత్యోత్సవము జరిగిన నాడు పట్టమహిషిగారికోసం మెదురు మాదిచూచి సర్వజనులలో చక్రవర్తికి తలవంపైనది. దాని నోర్చుకున్న చక్రవర్తి మరిదేని నోర్చుకోలేడు కాన, నేటి నిరసన మోర్చుకోలేకపోయినాడు. కాళిందీపర్వమును చేయుటకు కబురంపితిని. నాసాక్షాజ్ఞముకంటె, బౌద్ధమతముకంటె నాకు కాళిందీదేవి శాంతిప్రదాతిని. ఆ మెను మీతో కలసి దర్శింపవలె ననుకొంటిని. భట్టి: ప్రభూ మీకు నలుబదేండ్లు వచ్చినవి. నాకు నలుబదేండ్లు వచ్చినవి. పురుషులకు నలుబదేండ్లు నడి యౌవనము కావచ్చును. స్త్రీలకుకాదు. పట్టిస్త్రీ పసిపిల్ల. ఆమె లోకోత్తర సౌందర్యవతి. ఈ పట్టమహిషీత్వమామె కిచ్చి, ఆమెతో కలసి అచ్చటికి పోరాదా? చక్ర: భర్తయు, చక్రవర్తియు, నాజ్ఞానుసరణమును ప్రతీక్షించును కాని యాజ్ఞాస్వీకరణమునకు రాడు. భట్టి: ప్రభూ అట్లయినచో నేను వస్తువు పదండి. పాయం తనమా? ఇప్పుడేనా?

చక్ర: మీకు రానక్కరలేదు. భట్టి: క్షమించవలయును. తమకు కోపమేలవచ్చెనో నాకు తెలియకున్నది. చక్రవర్తి తనకిదుకు వచ్చెనని చెప్పలేదు ఇంతకుముందు నేను కబురు పంపితిని, నీకేల రాలేదని యనలేదు. నిజమేమనగా చక్రవర్తి కబురు వచ్చినపుడు భట్టిదేవి ధ్యానములో నుండెను. ఆమెకు ధ్యానసమయమందామె యెదుటనామెకు తెలియదు చెప్పిన దాని వినయముతో సన్నని స్వరముతో చెప్పెను. ఆమెకు చక్రవర్తిదగ్గరుండి కబురువచ్చినదనుటే తెలియదు. చక్రవర్తి మరల ప్రత్యేగ్ర దశనందిన 20 యేండ్లనాటి కోపము మనసులో నెట్టుకొని బయల్దేరెను. పోవుచు పోవుచు గడపలో నాగి యిట్లనెను: 'నీవు క్షత్రియకుటుంబమున జనించితివి. నాజన్మ నాకే తెలియదు నిన్ను రాక్షసవివాహము లొనితెచ్చితిని. తప్పంతయు నాదికాని నీదికాదు పిరపురుషదస్తునకు భట్టి గుర్తు స్థనంతుడ. అతనికి భట్టిదేవిమీద ప్రేమ కలదు. భట్టిదేవి క్షత్రియ. ఇట్లతని ప్రేమ వ్యర్థమయ్యెను. వీరపురుషుడు సత్పురుషుడు కాడు పరస్త్రీలోలనాడు. పదునారేండ్లు తీర్చుకొనెను ఇంకను తీర్చును. ఇదివరకు తీర్చినది తీర్చిన ట్లేకాదు. ఇప్పుడు తీర్చుబోవుదియే నిజముగా తీర్చుట. వీరపురుషుడుకు క్షత్రియుల మీద బ్రాహ్మణులమీద పెందు కింత కోపము? ఈ కోపమునకు కారణ మెవ్వరు? భట్టిదేవి.! ఈ రాజ్యమంతయు బౌద్ధమయముగా చేసినదెవరు? భట్టిదేవి! వీరపురుషుని జీవితమలో నిమగ్నమొకికించినదెవరు? భట్టిదేవి.! వీరపురుషుని జీవితంలోయు ఒక విడిహారస్థాన భట్టుచేసినదెవరు! భట్టిదేవి.! భట్టిదేవికి క్షత్రియత్వమన్న నంతియ భిన్నమెందులకు? బ్రాహ్మణులన్న యంత గౌరవమెందులకు? ఆ బ్రాహ్మణ్యమునకు ప్రతిక్రియగా వీరపురుషుడెంత చేసినాడు. అంతక్షత్రియులకు చేయలేదు. ఇపుడు క్షత్రియులకు చేయుచు' అను మనుగా భట్టిదేవి కోపమును, శోకమును కలుగగా చక్రవర్తి వంక కోపముతో చూచుచుకనలవాటనీకుకొర్చుచుండెను. చక్రవర్తి యామె ఎట్టి స్థితిలోనున్నదో విచారించనే లేదు ఒక పరిహాస వచనముతో నచటనుండి జరుపబోయెను. ఆయన తన సౌధమునకు తిరుగనంతనే కొడబలి యచ్చటనే కనపడినెను. ఆయన కొడబలిని చూచి యిట్లనెను ఆమ్మా! నేను నీకు తండ్రికదా! కొడబలి: అవును. చక్ర: లోకములో తండ్రికన్న గతిగు లలగురాలికొడుకు బలి: ఉండరు. చక్ర: లేవు నీకు వివాహమైనచో ఆ భర్త నాకంటె గతిగుడుగా కన్పించునా? కొడబలి: నేను వివాహమే కోరుకోను. చక్ర: అదియేమి? కొడబలి: నేను బౌద్ధ భిక్షుకురాల ననుకును. చక్ర: ఓరికే వివాహముచేసికొనుము. తరువాత భిక్షుకురాలవు కావచ్చును. కొడబలి: అట్లే కొడబలి శరీరములో భర్తృ నిరాకరణ హేతువునైనను, రక్త సమ్మిళిత సహజ పరిపాకవశము చేతనైనను, భర్త నెడబాసి యుండగలిగిన గుణము సహజముగానుండెను. రెండవది సంప్రదాయేతరముగ ప్రవర్తించుటకు తండ్రి పెంపకముండెను. కొడబలికి వివాహము, భర్త, సంసారము—ఈ మొదలైన భావములేమియు తెలియవు. ఆమెకు తన తండ్రి భగవంతుడు. తనయన్న కాపోవు చక్రవర్తి. భదంతుడు మొదలైన బౌద్ధమతాచార్యులు సృష్టిలోని సర్వ సంభారములు. విజయపురము బోధిసత్వుని రాజధాని. మరి యేదియు తెలియదు. ఎంత తెలియని పిల్ల కాకపోయిన మహావైత్యోత్సవములో పోయి పట్టమహిషీ నిర్లక్ష్యతి సింహాసనముపై కూర్చుండును? ఆమె పుట్టిన నాటనుండియు, స్త్రీలలో పెంపబడలేదు. తండ్రికనుమరగి బ్రతికిన నిముసములేదు. ఆ మెకు సృష్టియంతయు పురుషమయము. స్త్రీ పురుష సంయోగము చేత సృష్టిజరుగుచున్న దన్న జ్ఞానమే ఆమెకులేదు. యౌవనోదయముతో జంతువునకు లింగజ్ఞానోదయము కలుగునని కొందరు చెప్పవచ్చును. ఆ మెకదియు లేదు. బాహిరములైన కారణములు తెలిజ్ఞానమునకు పరిపోషకములేవో! ఆబాహిరములైన కారణములు కొడబలికి సమకూడుటకే వీలుకాలేదు — ఇంతి నామె స్త్రీకాదు. పురుషుడు కాదు. భట్టిదేవి మీద చక్రవర్తి పగతీర్చుట కుపయోగపడు ఆయుధము వలె నిలబడెను.

చక్రవర్తియొక్క పగత్రోవ భట్టిదేవి పుట్టియిటి యందుండెను. భట్టిదేవి కదంబుల యాడుబిడ్డ. భట్టిదేవి యన్నగారు రాజు. ఆయన కిద్దరు కుమార్లు. పెద్దవాడు యువరాజు. అతనికి వివాహమయ్యెను. రెండవవానికి వివాహము కావలయును. కొడబలికి తగిన సంబంధము. వీర పురుష దస్తుడు తన చెల్లెలు నెట్లు చూచునో కదంబ వనవాసులకు తెలియని విషయము కాదు. కాని పట్టమహిషి యామెయే యగుట, యామె మర్యాద కెప్పుడు భంగము కలుగకుండుట, కాదంబులకు భట్టిదేవి విషయమున కోపము కలుగనియలేదు. ఇప్పుడు వీరపురుషదత్తుని వద్దనుండి వార్త వచ్చెను, తన రెండవ కుమారునకు కొడబలి నిత్తునని. భట్టిదేవి సోదరుడు. చాల సంతసించెను. తన రెండవకొడుకు రాజుకాడు. చక్రవర్తి కొక్క తెయే కూతురు. మార్గాభిషిక్తుడు కానేరని తన కొడుకునకు చక్రవర్తి కూతునిచ్చుట యతనికి భట్టిదేవి యందు గల గౌరవము, తమయందు గల గౌరవము. చక్రవర్తి బౌద్ధుడు. ఏ నను క్షత్రియులైన తమతో సంబంధము పొందుకొనుటకిష్టము లేనివాడని వచ్చిన బ్రాహ్మణులను, మంత్రులను చెప్పిరి. వారు మరియు చెప్పిరి. చక్రవర్తి మనస్సు బౌద్ధమతము నెడల విముఖ మయ్యెనని మరల తాను క్షత్రియుడుగా నుండవలెనని వాంఛ చుచున్నదని. కదంబరాజు మిక్కిలి సంతోషించెను సంబంధ మంగీకరించెను. కదంబులు వనవాసమునుండి విజయపురికి తరలివచ్చిరి. వైత్యోత్సవ మెంతవైభవముగా జరిగెనో, వివాహమంత వైభవముగా జరిగెను. వివాహ మంతయు బ్రాహ్మణకర్మోచితముగా జరిగెను. బౌద్ధమతపు వాసనలేదు. ఆ వాసన వచ్చుటను లేదు ఒక్క కొడబలిలో తప్ప. ఆమె తిలకము ధరించలేదు. పారాణి పెట్టించుకొనలేదు. పసపలందుకొనలేదు. మంగళపర్కములు కూడ ధరించుటకు నంగీకరించలేదు. కాని చక్రవర్తి బ్రతిమాలి కొన్ని కొన్ని రయవల నామె చేత వధువు లక్షణాభినయము చేయించెను. ఆ మె వరునకెదురుగా పీటమీద కూర్చుండి తలవాల్చలేదు సిగ్గుపడలేదు. తన సహజధోరణిలో మాటాడుట మానలేదు. మగపెండ్లివారు పెండ్లికూతురులో నింటికివచ్చు కోడలిని చూడలేదు ఒక చక్రవర్తికూతును చూచిరి. వరుడు మార్గాభిషిక్తుడు కాబోవువాడు కాడు. తాను చక్రవర్తి ఏకదుహిత. ఈ తారతమ్యములవలన వగుపట్లు ప్రవర్తించుచుండెనని కొందరు లోలోన యనుకొనిరి. వివాహము మూన్నాళ్లు జరిగిపోయెను. ఆ మూన్నాళ్లలో నొక సాయంత్రము ఒక విచిత్ర సంఘటనము జరిగెను. ఆ సాయంకాలము వధూవరుల నొకచో కూర్చుండబెట్టి మంగళ్లగువు లెల్లరును, ముచ్చటచేయదలంచిరి. పాటలు పాడుట పూలచెండ్లు విసరించుట, గంధము పూయించుట, పదునారేండ్లలో నా చక్రవర్తుల సౌధముల జరిగిన వివాహమేలేదు. జరిగినను, బౌద్ధమతాచారానుకూలముగా జరిగెను. మగపెండ్లివారి స్త్రీలు యీ సమదాచారమును జరుపబోయిరి. ఆ సమయమున కొడబలి పురజోచితమైన దుస్తుల ధరించి గుర్రమెక్కి వేటకు బయలుదేరెను. రాజ్యములో నెవ్వరును వేటాడరాదు ఒక్కకొడబలి సర్వ నియమముల కతీతురాలు. మగపెండ్లివారి ముత్తైదువలామెకు వారించిరి. ఆమె యందరి మాటయు కాదనెను. అందులో నొకయామె, 'నీ విట్లు వెళ్లినచో నీమగ డేమికావలయునని నెనుకు?' కొడబలి యతనినిగూడ రమ్మనమనెను. అదివరకే పంట్లుపులిసిన పెండ్లికొడుకు యీ సమాధానము వినిన తరువాత పంట్లునొప్పి మొదలుపెట్టి పండ్లకు కప్పవేయవలసినంత స్థితిపట్టెను. కాని సర్వము నింత వ్యతిరేకముగానున్నను పెండ్లికుమారున కొక్కయాసకలదు. చక్రవర్తి కూతురన్న వ్యామోహము. రెండుకొద్దిగుర్రము. తమయూరునకు పోయినకరువాత నామెను కళ్లెములోనికి తీసికొని రావచ్చునని యూహ. ఇట్లు వివాహమెల్ల రసాభాసమయ్యెను. నాల్గవదినమున మగపెండ్లివారు బయల్దేరిరి. పెండ్లికూతును పంపిమనిరి కదంబరాజు తన తోబుట్టువుతో భట్టిదేవితో మాట్లాడెను. భట్టిదేవి పెండ్లి మూన్నాళ్లు దూరదూరముగ నుండెను. నగలు ధరించి ధరింపక, మొగము చూపి చూపక, యెదిగి యెదిగి యుండెను. తన యన్నగారితో భట్టిదేవి యిట్లనెను. ఈ వివాహము నన్నడిగి చేసికొనిరా? కొడబలి నా కూతురుకాదు. ఆమె క్షత్రియకాదు. అసలామెపిల్ల కాదు. చక్రవర్తి నామీద పగతీర్చుకొను నాయుధము. నేనాయనను క్షత్రియుడుకాడని యన్నదిలేదు. ఆయన క్షత్రియుడు కాడన్న యూహ నేనుగానూ రిక్షట్టితినని యాయనయూహ. ఇది యాయనయే కల్పించుకొని, యాయనయే దోహదముచేసి యామెను ప్రతికారాస్త్రముగా సిద్ధపరచెను. మీరు తెలియక ఈ వ్యూహములో పడితి. కొడబలి రాను రాదు. సంసారమును చేయదు. ఎట్లు చేయును? ఆమె స్త్రీ ప్రకృతికి బాహిరురాలా? కదంబరాజాలోచించెను. బంధుత్వములో నమ్మకములో నింత ద్రోహము చేయునా? ఇక్ష్వాకు సామ్రాజ్యము తాము పడవటి దిక్కున, క్షత్రియులుత్తరపు దిక్కున పెట్టని కోటలవలె నిలబియుండుటవలన కదా సాగుచున్నది? ఇప్పుడే విజయపురముమీద యుద్ధముచేసినచో నేమగును? తనసైన్యము వివాహముకొరకు తెచ్చిన పరిమితిసైన్యముగాని దండెత్తివచ్చుటకైన యపార సైన్యముకాదు. తాను విజయపురియిదికి దండెత్తిరాగలడా. దండెత్తివచ్చి యాగిరిదుర్గమును వశపర్చుకొనుట బ్రహ్మాతరము కాదు. అజయపారమైన పర్వతప్రాకారము అచ్ఛేద్యము. ద్రోహమును ద్రోహముతో నెదుర్కొనుట మంచిది. తాము తమరాజ్యమునకు పోయి యిక్ష్వాకు రాజ్యపు టెల్లలను కొల్లగొట్టవలయును మరి యేమైన చేయవలయును. ఇందు భట్టిదేవి మొగమాటమును లేదు. భట్టిదేవి యిచ్చట విడిదెరాలేనందెను. కాని తమ మనస్సు కొంతకాకపోయిన కొంత సక్రవర్తి కిట్లని తెలియచేయవలెను.

మరునాడు కదంబరాజ పరివారసహితుడు పెండ్లికూతును పంపించవలయునని మరల చక్రవర్తి నడిగెను. చక్రవర్తి యామెవచ్చినచో తీసికొనపొండనెను. వారపోయి కొడబలి నడిగిరి. కొడబలి గుర్రముమీద వచ్చి యిట్లనెను 'నేను చక్రవర్తికూతురను. పెండ్లికొడుకు సామాన్యమైన రాచకుమారుడు. నే నచ్చటకు వచ్చుట నా మర్యాదాభంగము. పెండ్లికొడుకే యిచ్చటనుండి పోవచ్చును' అనెను. కోపము లెట్లున్నను ఆమెమాటలు కొంతవరకు సమంజసములుగా కన్పించెను. పెండ్లికుమారుని మనస్సు కూడ కొంతవరకు వానియందు మొగ్గుచూపెను అహా! కొడబలి శరీరము స్త్రీ శరీర మనుటచేత పెండ్లికొడుకు పొందిన మోసము చెప్పరానిది. చివరకు పెండ్లికొడుకు విజయపురములో నుండిపోవునట్లే నిశ్చయింపబడెను. తక్కిన రాచ పెండ్లివారందరు వెడలిపోయిరి. ఇరువురి పరివారముతో పెండ్లికుమారుడు మాత్రము దిగబడెను. రెండు మూడు దినములు గడచెను. వారము గడచెను. రెండు వారములు గడచెను, మాసము గడచెను. రెండుమూడు మాసములు గడచెను. పెండ్లికొడుకు పేరు విజయవర్మ. విజయపురములో నతనిపే రెవ్వరికిని తెలియదు. పెండ్లికూతురనగ తెలియదు. అతనిని అల్లుడని కూడ వ్యవహరింపరు. పెండ్లికొడుకని మాత్రమందురు పెండ్లికొడుకు మేడనుండి ప్రతి సాయంకాలము పరిచారికలు కొడబలిని తీసికొనివచ్చుటకు పోవుదురు. కొడబలి బౌద్ధారామములో తిరిగి తిరిగి రేయి రెండు జాములు దాటిన తరువాత వచ్చును. మూడుజాలు దాటినతరువాత వచ్చును. ఒకప్పుడు రానేరాదు ఉదయకాలములయందు ఏస్తూపప్రాంతశిలా వేదికపైనో పండుకొని నిద్రించుచుండును. తలయుడుచుటయు, ఆకంఠముగ తాల్చిన శితకంఠ నామె బౌద్ధభిక్షుకురాలితనము తెల్పును. విజయవర్మ పరిచారకు లెవ్వరైనపోయి 'అమ్మా మీభర్త తమకొరకెదురు చూచుచున్నారని' చెప్పినచో నామె తీక్ష్ణముగా చూచి 'నాకు భర్త ఎవరక్కర్లేనే నైయతనికి భర్తనని చెప్పుడును. మొదటి దినములలో దాచబడిన యీమాట పోనుపోను విజయవర్మకు ప్రకాశితమయ్యెను. విజయవర్మ విజయపురమున నాల్గునెలలు కాపురముచేసెను. అతనికి పోను పోనొక భయము కల్గెను. తాను తనదేశము పోసెంచినచో పోనిత్తురా? తన్నిచ్చట బంధితుని చేయుదురా? ఒక నాడతడు చక్రవర్తివద్దకు పోయి, 'మహారాజా నేను మాయూరు పోదలచికొన్నా' నని చెప్పెను. ఆ చెప్పుట కాళిందీదేవి వద్ద జరిగెను. కాళిందియిట్లనెను. 'అది యేమయ్యా భార్య యిచ్చటనుండగా, నీ వచ్చటికేల పోవుదువు? భార్యను తీసికొనిపోవుదువా?' యనెను. విజయవర్మకు చక్రవర్తియెదుట నీమాత్రము మాటాడినవా రిదివరకు కనిపించలేదు. అతని రాచనెత్తురు మాటబిగువు సడలించిహృదయములోని కోపమునే వెలిపరచెను. 'అమ్మా నీవెవరు? చక్రవర్తి ఎదుట యింతమాత్రపు మాటాడుటకు సాహసించితివి! ఈయన నా మేనత్తభర్త. ఈయనకూతురు నాకు మేనత్తకూతురు. ఆమె చక్రవర్తికూతురు. నేను పట్టి రాజకుమారుడను. ఆమె బౌద్ధురాలు. నేను క్షత్రియుడను. మామేనత్తక్షత్రియ. చక్రవర్తి బౌద్ధుడు. ఐమూలలుగా మా దాంపత్యమును చూడుము. ఇరువదిదేండ్లనుండి మామేనత్త ఎట్లమనదో నేనట్లు కాబోవుచున్నాను. ఈబౌద్ధమతమును నిర్వికారమైన నాగార్జునుని కొండకు కొట్టుకొని మాక్షత్రియత్వమును కృష్ణానదీప్రవాహము తరగలంచల ప్రదిలిపోవుచున్నది. మహార్షులకూతురైన శతవాహనిబౌద్ధుల భిక్షాపాత్రల నింపుటకు పుట్టినది. రాజకుహిత యొక పగ సాధనము. ఆపగకు మొదలితుదల్లు తెలియవు. నాక్షత్రియత్వమును చక్రవర్తి నాశనము చేయుటకు తలపెట్టినాడు. నేను నాక్షత్రియత్వమును నాశనముకానీయను. నాశరీరమును చక్రవర్తికి యీ మాటలతో నిచ్చుచుంటిని. చక్రవర్తి బ్రాహ్మణులను కత్తితో నరికినాడట. బ్రాహ్మణులను నరకవచ్చును. బ్రాహ్మణులు సాయుధులా? వారి యాయుధము క్షత్రియులు. నన్ను నరుకమను' అని విజయవర్మ తలవంచి నిలచుండెను. కాళిందియు చక్రవర్తియు నిశ్చేష్టులై నిలచిపోయిరి. కొంతసేపుండి విజయవర్మ మరల నిట్లనెను. 'నేను రాజద్రోహము చేసితిని. ఈరాజ్యములో నిది రాజద్రోహము, మా రాజ్యములో నీమాటలు రాజద్రోహములు కావు. అనగా ఆరాజున కధికారమున్నంత మేర యది రాజద్రోహము. ఆహా! యేమి రాజాధికారము! ఈ రాజాధికారమునకు ధర్మము వలెసర్వతోవ్యాప్తి లేదు తనచుట్టు గిరిగీసికొని యిదియే సర్వావకాశ మనుట.

ఆనాడు సాయంకాలము విజయవర్మ తమదేశమునకు ప్రయాణముకట్టెను. ప్రతిపదము రాజాధికారులు తన్నడ్డగింతురని యే యాయనను కొనెను. సర్వాధికారులు తమస్థుబులుగానుండిరి ఒక్క రాజాజ్ఞయే లేదు. వారి గుర్రములు, రథములు విజయపుర గ్రామోత్తరదిశా మహాద్వారమునుండి వెలువడెను.

ఆయన వెడలిపోయెను వెడలిపోయినంతనే దక్షిణా పథమంతయు విజయవర్మ దుఃఖాకృతిమూర్తి వర్షర్తువు ప్రారంభించెను. మలుపంజలు ప్రతీకార రక్తదాహులయ్యెను. కృతనిశ్చయ క్షత్రియ మాలిబద్ధ సీమంత కేశబంధములవలె మొగిగ్గొకసమున నల్లగా ముడుచుకొనెను. క్షత్రియ హేతి చుట్టలవలె సౌదామినులు వియదచలములయ్యెను. వనవాసప్రాంత పశ్చిమ గిరి గ్రభాగముల కురిసిన వానల కొలది కొండలపైనుండి క్రిందివరకు కొండశిలువలవలె సెలయేర్లు ప్రవహింప నారంభించెను. ఇచట మహాపర్వతములు, ఇచటలోయలు, ఈ లోయలలో మేఘములు పట్టును. గిరిమేఖలా భాగములు సన్మేఘములుగా నుండును. కదంబదేశమంతయు, మేఘాచ్ఛాదిత మయ్యెను. విద్యుద్ధరితమయ్యెను. గిరిదరీముఖ ప్రపూర్ణమయ్యెను. యోత్రపుల సెలమీద కూడ నీ మొయిల్లగాలి సోకెను. రుద్రజటాధారాసమారబ్ధ పయోదావళులు పాతిసదృశ విద్యుల్లతలచ్చటను వెలయించెను. ఇతరములైన చిన్నిచిన్ని రాజ్యములలో కూడ కన్నులకోలటు మెగుములు మెరసెను. క్షత్రియుల కన్నీళ్లతోపాటు మొగిళ్లు కురిసెను. వారి ప్రతీకార వాక్యములతోపాటు టురుము లురిమెను. మున్నవస్త్రతో భద్రమైన ఇక్ష్వాకురాజ్యము నేడు నాల్గుదెసల విద్యుద్దండాంబోధరముల యెత్తిడి చేత సంఘకార భరితమైనట్లుండెను. కృష్ణానది తన కేమియు పట్టనట్లు, నాగార్జునుని కొండ కేవల ప్రవహించుచుండెను. ఆమె తన తరంగములతో కొండను కుద్దాలించవలయునని యూ! నాగార్జునుని కొండయొక్క ప్రత్యంత ధాత్రిమాత్రము తన శిలా ఘట్టనల విసం విసరి ముసరిన తరంగముల చిద్రుపలుగా చేయుచుండెను.

చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టునట్టి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సంశయముగా పోవును చెవిటివారు స్వచ్ఛముగావిందురు చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తి చెవుడైనను, తీరనిచెవుడైనను, జ్వరమువలనగాని, నరములబలహీనతవలనగాని గొంతునసవలనగాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనుమానములేకుండ మానును చీముకారుటకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును ఈఔషధముచే చేసుకునేటు చెవిటివారు బాగుగా విన గల్గుచున్నారు ధర రు 10 పోస్టేజి వేరు

ఏజంట్లు:—అప్పా అండు కంపెనీ, 286, వైనాబజారురోడ్డు, మద్రాసు.

బియ్యం, పిండి మిల్లు యజమానులకు!
యెమెరీ వాడుకదారులందరికి
"అలిరాక్సు" సింతెటిక్ యెమెరీ
"అలిరాక్సు" నరియైన యెమెరీ

తయారుచేయువారు:—E. K. Dickins, Shevaroy Bauxite Mines, Yercaud P.O.

ఇది మొదటి తరగతి యిండియన్ ప్రొడక్ట్. విదేశములనుండి దిగుమతి చేయబడుచున్న ఉత్తమతరగతి యెమెరీకంటె శ్రేష్ఠమనుటకిగా కానున్నను, దానితో సమానమయినదిగ పరిగణింపబడినది. ఇతర యెమిలిమేన్ యెమెరీన్నను మిక్కిలి సేలైనది.

"అలిరాక్సు" ఇండియాగవర్నమెంటు నల్లయి డిపార్టుమెంటుగారిచే ఆమోదింపబడినది. నదరు డిపార్టుమెంటువారు, ఇండియన్ రైల్వేలకును నైమానికళాభవారికిని నల్లయి చేయబడుచున్నది. ఇతర వివరములకు:

M/s. GORDON, WOODROFFE & CO., (MADRAS) Ltd.
P. B. No, 42, MADRAS.

కోలా

కోలా రాలుచున్న తలవెంద్రుకలకు ఆపి, నిగనిగలాడు నిడుపాటి మెలికలు తిరిగె నల్లని క్రొత్తవెంద్రుకలను దట్టముగ పెంచును.

తలవెంద్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, చేనుకొరకు యింకను తలవెంద్రుకలకు సంబంధించిన సమస్తవ్యాధులను కోలా నివారించును. ఒక్క కోలా సీసాతో 8 వంతుల తలనూనెను తయారుచేసుకోవచ్చును. కోలా హిందూదేశపు సుప్రసిద్ధ హైకోటానిక్. భారతదేశమందలి వేలకొలది ప్రజలు నిత్యమూ కోలాను వాడుతున్నారు. నేటినుండి మీరున్నూ వాడండి! అంతటా దొరుకును. సీసా వెల రు 0 14-0. 3 సీసాలకు వి. పి చార్జి లేదు.

వివరములకు

ది విజయా ట్రేడింగ్‌కంపెనీ (రిజిస్టర్డు) బెజవాడ.



ఈ ప్రత్యేకమైన టాయిలెట్ సబ్బు, మామూలు బట్టల సబ్బు కన్న యెక్కువ ఖరీదైనది కానిది మీరు నమ్మలేరా? అట్లయినచో నేను యీప్రత్యేకమైన సబ్బును వాడక సౌఖ్యము లాదాయము లేల పోగొట్టుకొనవలెను! దాని నురగను అలసిన నా శరీరములు యెంత శుభ్రపరచి హాయి నొసగుచున్నవు! చెప్పుకొనుండి చిలచిల మనిపించి యితర సబ్బులవలె నగదు! ఈ 'దాల' స్నానపు సబ్బు యితర గోద్రెజ్ టాయిలెట్ సబ్బులవలెనే నూటికి నూరు పాళ్లు శుద్ధమైన పదార్థము. కేవలము కలువలేయు మూలికా సైలములతో (టాయిలెట్ సబ్బు చేయుటకవలసినరీతిగా) మిక్కిలి శ్రద్ధగా చేయబడినదనియు చెప్పుదురు. బట్టల సబ్బులలోవలె కిటిలో 40 పాళ్లు నీళ్లుండవు. దాని సుగంధమునకు నాసికేంద్రియములకు ఆహ్లాదము కలిగించును. దాని అలాగాము కళ్లకింపుగా నుండును. ముందుగానే వాకు తెలిసినట్లే, మామూలు నల్లటి సబ్బు ఖరీదుకి దొరకు యీప్రత్యేక టర్కిషబాత్ సబ్బు వాడక, యితర పనికిమాలిన సబ్బులలో వా డుచుండవలసిరము నకు యింత హానిచేసికొనుచుండువారుగాను. ఐనను దుబ్బడు వాడుచుండుటన్న, అలవాటుగా వాడుటైనను నుండిది.

గోద్రెజ్ ఫ్యామిలీ: చౌకయును శ్రేష్ఠమైన టాయిలెట్ సబ్బు. ఆకర్షణీయమామూలుగుండి మంచి సువాసన వెదజల్లుచుండును.

నెం. 1 . నెం. 2
'బత్తి' . కాంబల్
లండ్రీ(స్ట్రాంగ్) . ఫ్యామిలీ
టర్కిష్ బాత్
షేవింగ్ స్టిక్
షేవింగ్ పౌడర్

మంచి మంచిపాట్లు చిరస్తు సైదవనియు, సంతృప్తికరమైన పరిశీలనము గ్యారంటీ యివ్వబడినది.

Godrej గోద్రెజ్
Turkish Bath
టర్కిష్ బాత్
టాయిలెట్ సబ్బు

గోద్రెజ్ సోప్సు లిమిటెడ్. మద్రాసు (164, బ్రాడ్వే): కోయంబ్టూరు (3, కామన్‌స్ట్రీట్.)

గోద్రెజ్ సబ్బుల ఒర్కిక బిల్లు న్యాయమైన ఖరీదు

నెం. 1.	9 అణాలు.	కాంబల్	5½ అణాలు.	ఫ్యామిలీ	2½ అణాలు.
నెం. 2.	6½ అణాలు.	లండ్రీ	5½ అణాలు.	టర్కిష్‌బాత్	3 అణాలు
బత్తి	4½ అణాలు.	షేవ	5½ అణాలు.	షేవింగ్‌స్టిక్	7½ అణాలు
బత్తి (చిన్నసైజు)	1½ అణాలు.			షేవింగ్ పౌడర్	4½ అణాలు.

సంకము మరియు అస్ట్రాంగ్ అథవా టర్పెంటైన్ టాన్సు వుండు చోటున ఖరీదులు కొంచెము ఎక్కువగా వుండును.

ప్రయోగశాలయందు

స్త్రీపురుష దస్తునకు ప్రసన్నతా ప్రసన్నతలు, కోప శాంతులు, నుండియుండి ఘట్టములు ఘట్టములుగా బయలుదేరును. పదిరోజులవరకుగా కాళిందీసౌధమునకుపోయి వచ్చినచో నితమునుచాల శాంతించును. ఆయన కొకయీయూహ తోచెను. భట్టిదేవి కాళిందీ దర్శనము చేసినచో భట్టిదేవికూడ తనకు వలె సుఖుకలుగునని. తాను భట్టిదేవికి కబురంపెను. ఆమె సమాధాన మిచ్చింపలేదు. తా నామెతో మాట్లాడియే పదునేను పదునారేండ్లకు తక్కువకాలేదు. కొడబలి పెరిగి పెద్దవై నవయౌవనవతియయ్యెను. ఆమె మాతృమూర్తుల తల్లిని పోలియుండును. కొడబలిగాని బాహుబలుడుగాని తల్లి యంతఃపురమునకుపోరు. వారికి తండ్రి సద్దనే చనవు. అప్పటివరకు చక్రవర్తి కొడబలికి వివాహ ప్రయత్నములు చేయలేదు. భట్టిదేవి తనకు ప్

చిత్తూరు కాంగ్రెస్‌నాయకుల పెరోల్‌పై విడుదల

చిత్తూరు, సెప్టెంబరు 6: కుప్పం వాస్తవ్యులు, మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఎమర్జెన్సీ రైతుసేవకులున్నైన శ్రీ ఎల్. సుందరం జి అయ్యర్ గారు వేలూరు సెంట్రల్ జైలందు 3 నెలల క్రిందట 1 నెల పెరోలులో విడుదలై సమాంతర సంవత్సరకాలము మరి చిత జాపూర్ జైలులో డిటెన్యూ చిత్తూరు న్యాయవాదులు శ్రీ డి. శ్రీనివాస అయ్యంగారు, ప్లీడ్వేటుగారు, ఒక నెల పెరోలు మీద విడుదల కాబడి చిత్తూరు వచ్చియున్నారు. (స్వ. వి.)

వార్షికోత్సవం

వారధి, గంటాం, రే 1-9-44 దీన జగత్సాంతి గ్రంథాలయ ప్రథమ వార్షికోత్సవము శ్రీపార్వతి జగన్నాథస్వామివారి అధిపత్యమున జయప్రదముగా జరుపబడెను.

ఇష్టపడి లోపు మిక్కిలి చౌకరకము

నాణ్యమైనది! మంచి కాంతి!

ఇండియన్ 'స్టార్లో'

వజ్రములు (రోల్డ్ గోల్డ్)

ఎస్. జే. సుబ్రహ్మణ్య చెట్టి,

జూయలర్, బిగ్ బజార్, తిరువనంతపురం,

కేబులాను చిరునామా.

మనవి

కొనితేను వర్తకులకునూ, కొన్ని వస్తువులకునూ ధరలు విపరీతముగా పెరిగిపోవుటచే మార్గదర్శనములకునూ, కొన్ని మందులకునూ 1-8-44 తేదీ నుండియు ధరలను అధికము చేయవలసివచ్చినదని సవినయముగ మనవి చేయుచున్నారము.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు,

రాజమండ్రి. (M. S. M. Ry.)

FERRADAGEN

విటమిన్స్ ఎ, బి, సి, డి, ఐన్మా, కాల్షియమ్, పొటాషియమ్, మెగ్నీషియమ్ మొదలగు ఔషధలవణములతో చేసి, బలకరమైన మాల్టుతో తయారు చేయబడి, రుచివంతమై, పుష్టినిచ్చు తేనెతో చేర్చబడిన టానిక్ అయియున్నది

ఇది నీరసముగాను, బలహీనముగాను ఉన్నవారికి, మిక్కిలి పాలిపోయిన వారందరికి, త్వరలో ఆరోగ్యము కలుగజేయును కిల్లలకు, పెద్దలకు మిక్కిలి ఉపయోగకరమైనది.

ది ఈస్టర్న్ డ్రగ్ కంపెనీ,

మచిలీపట్నము.

"లివరైట్"

పిల్లల కడుపులో బట్టవాడు

జయపూర్ ప్రజల కోరిక

మాచ్ ఖండు ఎలక్ట్రికు ప్రాజెక్టు

జయపూర్, సెప్టెంబరు 6: రురు ఈ పిర్యాదు స్కీమ్ కెన్నరాష్ట్ర ప్రభుత్వం అమలుజరిపితే ఒరిస్సా ప్రజలు బాగుపడతారనే నాదం అపరిశుద్ధమని ఖండిస్తూ, స్కీమ్ అమలు జరిగితే ఉభయతా అనుకూలంగా వుంటుందని ఆగస్టు 31 వ తేదీన ఇక్కడ జరిగిన పౌరసభలో తీర్మానించిరి. సభకు శ్రీ ఆ గజల శంకటేశ్ గారు అధ్యక్షత వహించిరి.

జలపాతం ఒరిస్సాకు చెందినదే నని తీర్పు; 1802 సెటిల్మెంట్ ప్రకారం జయపూర్ మహారాజావారికి మాడుగుల జయపూర్ జమీందారులలో ప్రవహించు మాచ్ ఖండ్ నదీజలపై పూర్తిగా హక్కు లున్నవి గనుక ఇందు విషయమై జయపూర్ మహారాజా మద్రాస్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోడానికి వీలుపడున్నవారు నిరాధారమనికూడా తీర్మానంలో స్పష్టీకరించబడెను. అంతేగాక 7 కోట్లు వ్యయం అనవసరమైన ఈ స్కీము నకు కేంద్రప్రభుత్వం సహాయంపై ఆర్థిక వ్యవహారం గట్టుబాటు చేసుకునే ఒరిస్సా ప్రభుత్వం అమలుజరుపడం అసంభవమనీ, పైగా ఈ స్కీమ్ ద్వారా జయపూర్ తిరిగి ఒరిస్సా మండలములు సైతం మద్రాస్ ప్రభుత్వం చౌకగా స్వప్నయిచేయగల విద్యుచ్ఛక్తి సహాయంతో పరిశ్రమలను అభివృద్ధి పరచుకోవచ్చునని కూడా తీర్మానంలో తెలియజేయడమైనది

ఒరిస్సా గవర్నరువద్దకు రాయబారం

కొరాపుట్, సెప్టెంబరు 6: ఇటీవల జరిగిన బహిరంగసభలో నియమింపబడిన కార్యవర్గం తెలుగున బికాంచరణ పట్నాయకు, హరిహర మహాపాత్రో, నిరంజన కిశోరదాసు, లాలా మోహనపట్నాయకు, కె. కె. రథూరుగార్లు గవర్నరువద్దకు రాయబారము వెడలి, దుడుగు హైడ్రో ఎలక్ట్రికు స్కీముగూర్చి జయపురం మహారాజు మద్రాసు ప్రభుత్వంతో గావించుకొన్న ఒడంబడికకు విరుద్ధంగా వొక విన్నపం దాఖలుచేసిరి. గవర్నరు శాంతంగా వినెనని తెలియుచున్నది.

సత్తెనపల్లిలో దొంగవిక్రయంకేసు

సత్తెనపల్లి, సెప్టెంబరు 8: ఇక్కడి కర్తకులు కొందరు దొంగతనంగా నర్సారావుపేటలో నుంచి 90 జొన్నల బస్తాలు తేగా పట్టుబడినీ, వారిపై కేసు నడుస్తున్నదనీ తెలియవచ్చింది. (ఒ. వి.)

శ్రీ దుర్భా కృష్ణమూర్తి అరెస్టు

సత్తెనపల్లి, సెప్టెంబరు 8: ఆగస్టు 17 వరకు తాలూకా కమ్యూనిస్టుకమిటీ అధ్యక్షుడు జరిగిన జాతీయ ఐక్యతావారపు ప్రచార సందర్భంలో శిఖరం గ్రామంలో ఊరేగింపుజరిపి జిల్లాకలెక్టరు ఆర్డరుడిఫెన్సు రూలు 56 అతిక్రమించారని సెప్టెంబరు 8 వ తేదీన శ్రీ దుర్భా కృష్ణమూర్తి, దర్శి లక్ష్మయ్యగార్లను అరెస్టుచేసి సత్తెనపల్లి సబ్ జైలులో ఉంచారు.

శ్రీ యస్. యస్. వరదాచారిగారి పెరోలు పొడిగింపు

తిరువలి, సెప్టెంబరు 6: శ్రీ ఎస్. యస్. వరదాచారి యం. యల్. ఏ. గారు ఒక నెల పెరోలుపై విడుదలగాబడి ఇచ్చట యున్నారు. వారి పెరోలుకాలము మరి కొన్ని దినములకు పొడిగించడమైనది.

ఆలీపురం జైలుదికార్లపై సూ. శ్రీహరిరావుగారి దావా

జల్లి, సెప్టెంబరు 6: ఆల్లిపురం రాజకీయ కారాగార అధికారులపైన నూ, మద్రాసు రాష్ట్రీయ ప్రభుత్వముపైనను, నష్టపరిహారమునకై సూరంపూడి శ్రీ హరిరావుగారు తెచ్చిన దావా నిన్న విచారణకు వచ్చినప్పుడు, దావాలో నిర్గయింపవలసిన అంశములు జిల్లాజడ్జి న్యాక్ గారిచే నిర్ధరింపబడెను.

వాది కేవిధమగు ప్రతీకారము నిమ్మవలెను?

అక్టోబరు 4 వ తేదీ పత్రములను దాఖలు చేయుటకై దావా వాయిదా వేయబడెను. (స్వ. వి.)

ఒరిస్సా 'టెస్ట్' ఇక అగత్యం లేదు

దక్షిణ ఒరిస్సా తెలుగు ఉపాధ్యాయులు

బరంపురం, ఆగస్టు 31: బరంపురం మ్యునిసిపల్ కౌన్సిల్ మెంబర్లయొక్కయు చెయిర్మన్, వైస్ చెయిర్మన్ గార్ల యొక్కయు జీతం 1-10-44 నుండి మరొక మూడు నెలలు పొడిగింపబడినదా, యీలోపుగానే ఎలక్షన్లు చేసి 1-1-45 కు శాశ్వతకౌన్సిలు పనిచేటట్టుగా ఏర్పాటు చేయవలెనని ప్రభుత్వము మ్యునిసిపాలిటీకి తెలియపరచినట్లు నిన్నటి మ్యునిసిపల్ కౌన్సిలు సమావేశంలో తెలిసినది.

* * *

దక్షిణ ఒరిస్సాలోని ప్రాథమిక పాఠశాలల్లోని స్థిరమైన ఉపాధ్యాయులు గాని, తాత్కాలిక ఉపాధ్యాయులుగాని, ఇంగ్లీషు తెలియనివారు ఒరియా "టెస్టు" అవసరంగా వ్రాయకూడదని ప్రభుత్వం ఆర్డరు జారీచేసినట్టుగాకూడా నన్న మ్యునిసిపల్ కౌన్సిలుసభలో నిశ్చయపడింది (ఈవిషయమై ఇప్పటి ఆంధ్రులు ఎక్కువగా ఆందోళనచెంది ఆందోళన సాగించారు. తెలుగు ఉపాధ్యాయులు ప్రతిగాడు యీ ఒరియా టెస్టు వ్రాయనవసరం లేక పోతే ఉద్యోగాలు తీసివేస్తారు, ఇంక్రిమెంట్లు ఆపుచేస్తారు. ప్రమోషన్లు ఆపుచేస్తారు, అన్న ఆర్డరును వ్యతిరేకిస్తూ చేసిన ఆందోళన ఫలితమని ఊహించవలసి ఉంది. ఇక్కడ తెలుగు ఎలిమెంటరీ స్కూల్లు, ఒరియా ఎలిమెంటరీస్కూల్లు అని ప్రత్యేకంగా ఉన్నప్పుడు, తెలుగు ఎలిమెంటరీస్కూల్లలోని తెలుగు ఉపాధ్యాయులు, యీ అవసర "టెస్టు" ఎందుకు వ్రాయకూడాలి యిది తెలుగువారిని బాధపెట్టడానికి చేసిన ఆర్డరు, అని ఆందోళనజరిగింది దాని ఫలితంగా యిప్పుడు ఈ ఆర్డరు వ్యాయిదాపడినట్టు కనబడుతూంది కాని ఇంగ్లీషు రానివారే ఈ "టెస్టు" కు అర్హులని ఎందుకు యీ ఆర్డరులో అన్నారో మళ్లీ బోధపడకుండా ఉంది)

* * *

ఒరిస్సా మెట్రిక్యులేషను పరీక్షకు తెలుగున కూడా పరీక్షాప్రశ్నలకు జవాబులు వ్రాయవచ్చునని ఒరిస్సా యూనివర్సిటీ ఎకెడిమిక్ కౌన్సిలువారు తీర్మానించారు. తెలుగు బోధనభాషగా నుపయోగించవలసినదని, యిచ్చటి తెలుగువారు చేస్తున్న ఆందోళన కిది ఫలితం కాని తెలుగున పాఠాలు బోధించే ఏర్పాట్లుమాత్రం ఏ విధంగా చేస్తారో తెలియదు.

* * *

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎఫెయిర్స్ యొక్క మెంబరుగా శ్రీ ఎ. ఎస్. ఎస్. మూర్తిగారు ఎన్నుకోబడిరి వీరిది భద్రపురం. ప్రస్తుతం అక్కడే ఉన్నారు. ఇక్కడ గౌరవ మేజస్ట్రేటు ఈయన "నాన్ పార్టీ కాన్ఫరెన్సు" సభ్యుడు. "ఆంధ్రపత్రిక"కు ప్రత్యేకవిలేఖరి. (స్వ. వి.)

నాట్యకళాప్రపూర్ణుని షష్టిపూర్తి

నూజివీడు, సెప్టెంబరు 8: ఆంధ్రనాటక కళాపరిషత్కార్యదర్శి శ్రీయు మాధవాచార్యులుగారిట్లు వ్రాస్తున్నారు:

భారతదేశమునందేగాక విదేశములందును నాట్యకళా ధురంధరులని ప్రసిద్ధిగాంచి నాటకరంగమునసేగాక సినిమారంగమున గూడ సిద్ధవటులనిపించుకొన్న నాట్యకళాప్రపూర్ణులు శ్రీమాన్ బళ్లారి రాఘవాచార్యులవారికి షష్టిపూర్తియగుచున్నది.

ఈ షష్టిపూర్తి ఉత్సవము ఆంధ్రులు వైభవముగా జరుపవలెను. ఒక నిధిని సేకరించి ఆ సమయమున వారికీయవచ్చును. ప్రముఖుల వ్యాసావళిగల ఒక నాటకరంగ సంపుటమును ముద్రింపించి దానిని వారికి సమర్పించవచ్చును. ఆంధ్రకళాభిమానులెల్లరు ఈ ఉత్సవ కార్యక్రమము నడపి చేయుదురనియవలెను.

రాజా బహద్దర్ వెంకటరామారెడ్డిగారు

హైదరాబాదు, సెప్టెంబరు 8: శ్రీ రాజా బహద్దర్ వెంకటరామారెడ్డిగారి 75 వ జన్మదినోత్సవ సందర్భంలో 28 ప్రజాసంస్థల వారికి సన్మానపత్రము సమర్పించినని శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయమునకు సెప్టెంబరు 1 వ తేదీ అర్పణలు గా పిని యెమ్మెల్యేలకిని. స్వ. వి.

ఇనాందార్లకోర్కె

బెజవాడ, సెప్టెంబరు 6: ఇనాందార్లను జమీందార్లతో జమకట్టి వారి హక్కులను లాగివేయడానికి ప్రభుత్వం సమకట్టడం సముచితం కాదనీ, సేరీ భూములలో వందలకొలది ఎకరాలన్న వారి కపిపడం, మేల్వరం హక్కులు రెండు భద్రంగా వుండగా పేద ఇనాందార్లపై ప్రభుత్వం దుడుకుడం అన్యాయమనీ, ఆంధ్రరాష్ట్ర ఇనాందార్లసంఘ కార్యదర్శి తెలియజేస్తున్నారు.

దుర్లేరియా

తిరుపతి మిషన్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులనేకులు మలేరియాతో బాధపడుచుండుటవలన బడికి కొన్నిదినములు సెలవు వ్యవధినిచ్చి.

ఆంధ్రమహిళాసభ దసరా ఉత్సవాలు

చెన్నపట్నం, సెప్టెంబరు 8: ఆంధ్రమహిళాభ్యుదయకులు, మీర్జాపురం రాణిగారు, కార్యదర్శిగా నుమ్మడిదల దుర్గాబాయిగారు ఈ విధంగా ప్రకటిస్తున్నారు: ఆంధ్రమహిళాసభ దసరా ఉత్సవములు 1944 సెప్టెంబరు 23 వ తేదీనుండి 27 వ తేదీ వరకు జరుపబడును.

కార్యక్రమము: 1. ఖాదీప్రదర్శన, 2. చిత్రకళ, గృహపరిశ్రమ, చేతిపనుల ప్రదర్శనములు, 3. సంగీత, నృత్యములలో పోటీలు, 4. తెలుగుభాషలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు. చిత్రకళాప్రదర్శనము చేతిపనుల ప్రదర్శనము జరుపుటకు ఇవ్వబడును.

ఈ పై కార్యక్రమములో ఆంధ్రదేశములోని స్త్రీ సంస్థలన్నియు, కళాశాలలు, హైస్కూళ్లు, మహిళా సంఘములన్నియు పాల్గొని, వీనిని విజయవంతముగ చేయగోరుచున్నాము వివరములు తెలియగోరువారు—కార్యదర్శి, ఆంధ్రమహిళా సభ, మైలాపూర్ అని వ్రాయగోరుచున్నాం

సర్వెంట్సు ఆఫ్ ఇండియా

సర్వెంట్సు ఆఫ్ ఇండియా మదరాసు శాఖ కార్యదర్శి నుండిన ఆర్. సూర్యనారాయణరావుగారు, ఆపదలికి రాజీనామా నిచ్చవలసివచ్చినందున, అధ్యక్షులు ఎస్. ఆర్ వెంకటరామనుగారే ఆ పని చూసుకుంటున్నారు.

భారతదేశ అను తెలుగు దినపత్రికను రూ 2000 ధరావతు కోసం ఉత్తరువును, ప్రభుత్వవారు రాష్ట్రీయ పత్రికా పరిషత్ సంఘం సూచనపై ఉపసంహరించుకొనిరి.

పునర్నిర్మాణ సంఘం

మద్రాసు యుద్ధానంతర పునర్నిర్మాణ సంఘం సభ్యులసంఖ్య ఇంకా ప్రభుత్వవారు హెచ్చిస్తారు. వుద్యోగం మానివేసిన పైనికులు, సం. (16 గురు సభ్యులు) పరిశ్రమలు (14) వ్యవసాయం (15) చేపలు (7) ఆడవులు (9) వెటర్నరీ (6) ఎగ్రిగేషను (10) రహదారులు (10) రవాణా (8) ప్రజారోగ్యం (10) విద్య (13)

ఉద్యోగుల మార్పులు

ఎ. ఆర్. మాలికగారు ఐ. సి. ఎస్. ఆర్థికశాఖ కార్యదర్శి 1 నెల సెలవుపంచబడిరి. వారిస్థానే డి డబ్ల్యు. డాడు వెలుగారు పనిచేయుదురు.

డిక్సు గారు

ఎ ఎఫ్ డబ్ల్యు డిక్సు ఐ సి. ఎస్. గారు రివెన్యూబోర్డు సభ్యులుగను, సివిల్ సప్లయిసు కమిషనరుగను, హర్టుబ్రవుగారి సెలవులో (రేపటినుండి) నియమింపబడిరి.

తుంగభద్ర ప్రాజెక్టు: నిజాం బడ్జెట్‌లో అంశం

తుంగభద్ర నిర్మాణమునకై రాగల నైజాం బడ్జెటులో కొంత గొప్ప మొత్తం ప్రత్యేకించబడినది బడ్జెటులో ఏర్పడగల మూడు, నాలుగు కోటి మిగులును నిర్మాణ కార్యక్రమములకై రిజర్వు నిధులుగా ఏర్పాటు చేయుదురు. తెలంగాణా ఎ. ఆర్. పి శాఖలో గుమాస్తా పనులకు కనీస విద్యాలయం, జాతులు ప్రాతినిధ్య నియమం పర్తింపచేయుచు నిబంధనలను మార్చిరి.

భైరవరసు రంగయ్యగారు

నంద్యాల, సెప్టెంబరు 6: చాలకాలము సెల్లూరుజిల్లా రెవిన్యూ డిపార్టుమెంటులో నుంటుండి రిటైరైన భైరవరసు రంగయ్యగారు నిన్న నంద్యాలలో తమ కూతురుగారి బస "వాలట్లగృహము" నందు 73 వ యేట దివంగతులయిరి. వీరి కుమారుడు డాక్టరు సుందరరామారావుగారు ఆంధ్రవిశ్వవిద్యాలయ కళాశాలలో ఫిజిక్సు ఉపన్యాసకులు; కీ॥ శే॥ రంగయ్యగారి తమ్ములు శేషగిరిరావుగారు అలహాబాదులోని "లీడరు" పత్రికలో చీఫ్ రిపోర్టరుగ నున్నారు. "పైస్సు ఆఫ్ ఇండియా" పత్రిక చీఫ్ రిపోర్టరు హనుమంతరావుగారు, రంగయ్యగారికి దగ్గరబంధువు. తోడి అల్లుడు (ఒ. వి.)

అబ్దుల్ వహాబ్ సాహెబ్‌గారు

బందరు, సెప్టెంబరు 6: బందరు ఇనుగురు పేట కాపురస్తులు ఘోషనుదారులు సుబేదార్ మేజరు క్యాప్టెన్ (ఆనరీ) అబ్దుల్ వాహబు సాహెబుగారు నిన్నటి రోజున మరణించిరని తెలుపుటకు చింతిల్లుచున్నాము. వీరికి వయస్సు 75. భార్యను, 4 గురు కుమారులను, యిద్దరు కుమార్తెలను, బంధువులను, స్నేహితులను దుఃఖసముద్రములో ముంచివేసిరి. వాహబుసాహెబుగారు భక్తుడు, దాతృత్వము గలవారు.

విధిలేని నిరుద్యోగం

మదరాసు, సెప్టెంబరు 9: జొన్నలేకను ముడిసరుకులులేకను యీర కారణముల వల్లను కర్మాగారాలలో పనిసలిపోయి విధిలేక నిరుద్యోగం సంభవించినపుడు పనివారికి మొదటిపక్షంలో 3/4 వంతు జీతం, రెండో పక్షంలో ½ జీతం ఒక నెల యిప్పించాలని ఇండియా ప్రభుత్వంవారు నిశ్చయించిరి. ప్రైవేటు కర్మాగారాలను అట్లు ప్రోత్సహించవలసినదిగా మాదిం పగ మదరాసు ప్రభుత్వంవారు అంగీకరించిరి.

ఉస్మానియా విశ్వవిద్యాలయ వైపరీత్యం

బొంబాయిలో జరుగు కళాశాల అభివృద్ధి సమావేశనలపై వ్యాఖ్యానిస్తూ, "తెలంగాణా నైజాంలో గల విద్యావిధానమును గూర్చి ఇట్లనున్నది: "ఈ విషయమున ఉస్మానియా విశ్వవిద్యాలయము విపరీత పద్ధతి నవలంబించియున్నది. మన విశ్వవిద్యాలయముక్రింద (1) ప్రయివేటు కళాశాలలు వుండజాలవు. (2) మన రాష్ట్రమునకు బయటనున్న ఏ విశ్వవిద్యాలయము వలెను మన రాజ్యములోని ఏ కళాశాలయు అంగీకరించబడుటకు ప్రభుత్వమువారు అంగీకరించజాలరు. ఈ నిర్బంధముల మూలమున ఇదివరకు ప్రజాసంస్థల పక్షమున కళాశాల స్థాపించుటకు పనులు బట్టి విజ్ఞప్తులు నిరాకరింపబడినవి మేమెగి ఆలోచనలలో మూడు నాలుగు ఇట్టి విజ్ఞప్తులు గడువన రెండేండ్లలో పంపుకొనబడినవి. అని అంగీకరింపబడి వుండి చో, మన రాజ్యమున మూడు కొత్త కళాశాలలు ఏర్పడియుండెడివి."

కర్పూరంపాడి ధర నిర్ణయం

బొంబాయి, సెప్టెంబరు 8: సింతటి కర్పూరంపాడి ధర హండ్రెడు పౌండుకు రు 385 పాము రు 4 కన్నను ఎక్కువగ విక్రయింపరాదని ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది. కొండ ప్రదేశాలలో 8% కుక్కలకు అమ్మవచ్చును

వార్ధాలో సిగరెట్ల అరెస్టు

వార్ధా, సెప్టెంబరు 8: ఊరేగింపులు ప్రదర్శనాలు జరపకూడదను ఉత్తరువులను లెక్కచేయనందులకు పాకిస్తాను ప్రతిఘటనోద్యమపు కార్యదర్శి తాళేగారిని మరి నిదిరిమనాల టీరులను పోలీసువారు అరెస్టుచేసిరి

దక్షిణ ఫిలిప్పీన్సుకు మిత్రదాడుల ప్రమాదం

లండను, సెప్టెంబరు 9: దక్షిణ ఫిలిప్పీన్ దీవులపై మితిమీరిన బలాధిక్యత ఏర్పడి దని జనరల్ మెక్‌ఆర్థర్ శాఖాలయ అధికార ప్రకటన తెలియజేస్తున్నది

దక్షిణ ఫ్రాన్సు యుద్ధం

ఫ్రెంచి గోరిల్లాలు

జనరల్ డి గాల్ అధ్వర్యకి దపోరాడుతున్న ఫ్రెంచి గోరిల్లానేలలు బునగారమువాడు పాయింటర్స్ పట్టణంలో ప్రవేశించినవి. బెంకాస్, బెల్‌ఫోర్టులమధ్య ప్రస్తుతం గోరిల్లా యుద్ధం.

మదనపల్లి తాలూకాలో కలరా

మదనపల్లి, సెప్టెంబరు 9.: మదనపల్లి తాలూకా పెద్దతిప్పసముద్రము గ్రామంలో 13 మందికి కలరా కలిగి సుమారు 8 మంది మరణించినారని యీ దినం యిచ్చటవార్త తెలిసింది. కదిరి గ్రామానుంచీ ఈ అంటువ్యాధి అక్కడికి వ్యాపించినదని ఊహించబడింది. తిప్పసముద్రమునుంచీ యీ వూరికి జనం వస్తూవున్నారు. స్వ. వి.

రాజకీయఖైదీల విడుదల

తెనాలి, సెప్టెంబరు 9: తెనాలి రైల్వే కేసులో శిక్షను పొందిన శ్రీ తురగా వెంకటేశ్వరరావుగారు తమ శిక్షాకాలమును గడపి ఆలిపురం జైలునుండి విడుదలగా బరి నేడు తెనాలికి వచ్చిరి.

రామయ్య పెరోలు పొడిగింపు

అమృతలూరు వాస్తవ్యులు శ్రీ వెలుగోలు సీతారామయ్యగారి పెరోలు తిరిగి 15 రోజులు పొడిగింపబడినది. (స్వ. వి.)

కస్తూరిబా ఆంధ్రనిధి

శ్రీ వసంతకోకిలం కచేరికి పదివేలు వసూలు

మద్రాసు, సెప్టెంబరు 9: మద్రాసుఆంధ్ర సంఘం తరపున కస్తూరిబా ఆంధ్ర నిధికిగాను ఏర్పరుచబడిన శ్రీమతి వసంతకోకిలం పాటకచేరి నిన్న సెంట్ మేరీస్ హాలులో నిర్విఘ్నంగా నెరవేరింది. న్యాయమూర్తి బి. సోమయ్యగారు శ్రీమతి వసంతకోకిలం గారికి సంఘం పక్షాన కృతజ్ఞతలు ప్రకటించి, ఈ కచ్చేరికి రు 10,133 లు వసూలైనందుకు సంతసం వెలిబుచ్చుతూ, ఈ పుణ్యమానికి నడుంకట్టుకొని పనిచేసిన ప్రముఖుల సేవలను ప్రశంసించారు.

ఆంధ్ర న్యాయవాది నేతి సుబ్రహ్మణ్యం, ఆడిటర్లు పి బ్రహ్మయ్యగార్ల కృషి ప్రత్యేకంగా పేర్కొనతగినది

డచ్ న్యూ గినిదీవిపై మిత్రసేనలు దిగినవి

అగ్నేయ పసిఫిక్ కేంద్రం, సెప్టెంబరు 9: కడచిన గురువారం మిత్రసేనలు డచ్ న్యూ గినికి చేరిన సియాక్ దీవికి సమీపంగనున్న సోపియోలి దీవిపై దిగినవి. శత్రువులు ప్రతిఘటన లేకుండెను. ఈ దీవి మిత్రసేనల స్వాధీనమగుటవల్ల గిల్ మిక అఘాతంలో మిత్రసేనలకు చక్కని స్థావరం దొరికినదని జెనరలు మెక్‌ఆర్థరు కార్యాలయమునుండి ఒక ప్రకటనగావింపబడినది.

మిత్రసేనాలు ఉత్తర సెలిబిస్ దీవులపై 180 టన్నుల బాంబులను పడవేసి శత్రు స్థావరములకు అధికమగునష్టం కలుగజేసినవి.

బ్రిటానియా డైమండ్ కంపెనీ

మెయిన్ బజారు,

తిరుచునాపల్లి.

మంచి నమ్మకస్థులైనవారి మేనేజిమెంటుక్రింద నడుపబడుచున్నది. బోరుడ్యాపారస్థులకు భారాలభ్యమైన డిస్కౌంటు యివ్వబడును. కోరినవారికి క్యాటలాగు ఉచితము

ప్రకటన

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

తిరుపతిలో బ్రహ్మోత్సవము 1944

ప్రయాణీకులకు తెలియుటకుగాను, పై ఉత్సవసందర్భమున మద్రాసు గవర్నమెంటు, యెడ్యుకేషన్ అండ్ పబ్లిక్ హెల్తు డిపార్టుమెంటువారిచే జారీ చేయబడిన నిషేధపు ఉత్తరువు దిగువ నుదహరింపబడినది.

భారతదేశరక్షణ నిబంధనలలో 85-బి రూలుయొక్క సబ్‌రూలు (1) క్లుప్తపరిచిన అధికారముచేతనుసరించి, మద్రాసు గవర్నరుగారు యిందుమూలమున తెలియపరచునదేమనగా, మద్రాసు అండ్ సదరన్ మరాటా రైల్వేయొక్క పాకాల-వెంకటగిరి, కోమూరు-నగరి సెక్షనులమీదనున్న స్టేషనులకు ప్రయాణము చేయుటకు ప్రయాణీకులు 16-9-1944 నుండి 28-9-1944 వరకు (రెండు రోజులు సహా) తిరుపతిలోనిబ్రహ్మోత్సవమునకుగాక తాము వ్యాపారమునిమిత్త ప్రయాణము చేయుచున్నట్లు సదరు రైల్వే అధికారులకు సంతృప్తికరముగా సంజాయిషీ యిచ్చిననే తప్ప, వారు, ఆ రైల్వేమీద ప్రయాణము చేయుటకు అనుమతింపబడరు.

(గవర్నరుగారి ఉత్తరువు ననుసరించి)

Fort St. George
Madras- 31-8-44

C. O. COOREY,
Dy. Secretary to Government.

★ స్టార్ ★

కట్టకడపటి 11-వ వారము!

న్యూ థియేటర్సు వారి

మనోహర సంగీత శుభాంత చిత్రము

జీవాపస్మార

నటీనటులు:

భారతీదేవి, అఫిత్ బరన్, నవాబ్

బ్రహ్మాండమగు రంజాన్ వేడుక

ఆరంభం ది 15-9-44 శుక్రవారం

బాంబేటాకీస్ వారి

సమ్మోహిత చిత్రము!

"హమారీ-బాత్"

నటీనటులు

దేవికారాణి - జైరాజ్

సంగీతము, శృంగారము, హాస్యము,

ఉద్వేగము మేళవింపజేసిన చిత్రము!

ఉత్తమమగు కాలక్షేపము.





Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T., Madras.

వేజీలు 1168 వస్తుగుణప్రకాశిక వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, వేటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లను తెలుపువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు, నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అర్థింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషను పేరు తెలుపునెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతి పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది

కలరు కుంకము

పరస్వతి:—అత్తమ్మగారూ! ఎప్పుడు చేసిన పిచ్చిపనే మీరు మరిచిపోతున్నారే! ఏమిటక్కా అది.

లత్తమ్మ:—భానక్కా! ఏమంటారా! మొన్న మీ యింటాయన చెన్నపట్నం వెళ్లారుగదూ! అప్పుడు టి. గురుస్వామిశెట్టిగారొచ్చి కలర్ కుంకుమ కొనితెచ్చారు. అది పెట్టుకొన్నాను. అంచేత అగ్గ!

పరస్వతి—అ అడ్డదు వాడుగాజ చెప్పుదూ తెప్పించుకుంటాను.

లత్తమ్మ:—టి. గురుస్వామిశెట్టిగారు

144, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.